RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 77 శుక్రవారం 31 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## కేంద్ర సహకారంతో రైతులను ఆదుకుంటాం

- మంత్రి పొన్నం ప్రభాకర్
- హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని
- పూర్తిగా జలమయం అయిందని మంత్రి పొన్నం తెలిపారు
- రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు
- వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని , కొట్టుకుపోయిందని మంత్రి పొన్నం అన్నారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలని ఇక్కడ పర్యటించాలన్నారు
- అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలన్నారు



సిద్దిపేట జిల్లా కోహెడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. పోరెడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టంతో ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని పూర్తిగా జలమయం అయిందని తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు. వర్షాలకు రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని చెప్పారు.ఇప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని హుస్నాబాద్‌లో - మిగతా 2 లో

## హరీశ్ రావు ఇంటికి వెళ్లి పరామర్శించిన కవిత



- హరీశ్ తండ్రి మృతి పట్ల కుటుంబానికి సంతాపం
- అంత్యక్రియలకు గైర్హాజరు కావడంతో
- రేగిన ఊహాగానాలు
- గతంలో కాళేశ్వరంపై హరీశ్‌ను
- టార్గెట్ చేసిన కవిత

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి హరీశ్ రావును పరామర్శించారు. హరీశ్ రావు తండ్రి సత్యనారాయణరావు రెండు రోజుల క్రితం మరణించిన సంగతి తెలిసిందే. ఈరోజు హరీశ్ ఇంటికి వెళ్లిన కవిత, ఆయన కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సత్యనారాయణరావు మృతి పట్ల విచారం వ్యక్తం చేసి, - మిగతా 2 లో

## అజారుద్దీన్ మంత్రి పదవికి బీజేపీ బ్రేకులు




- ఈసీకి ఫిర్యాదు
- మంత్రివర్గంలోకి అజారుద్దీన్‌ను తీసుకునేందుకు సీఎం రేవంత్ యోచన
- ఈ నెల 31న ప్రమాణ స్వీకారం ఉంటుందన్న ఊహాగానాలు
- మంత్రివర్గ విస్తరణను అడ్డుకోవాలని బీజేపీ ప్రయత్నం
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలిసిన కమలం నేతలు
- విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని ఈసీకి విజ్ఞప్తి

తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతున్నట్లు ప్రచారంలో ఉన్న మంత్రివర్గ విస్తరణకు బ్రేకులు వేసేందుకు బీజేపీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ మేరకు బీజేపీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డిని కలిసి, విస్తరణకు అనుమతి ఇవ్వవద్దని కోరారు.వివరాల్లోకి వెళితే, మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల నిర్ణయించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఈ నెల 31వ తేదీన - మిగతా 2 లో

## ఏఐతో అదరగొట్టిన గూగుల్ ఆదాయంలో ఆల్ టైమ్ రికార్డ్!

- చరిత్రలో తొలిసారి 100 బిలియన్ డాలర్ల త్రైమాసిక ఆదాయాన్ని ప్రకటించిన ఆల్ఫాబెట్
- సెర్చ్, యూట్యూబ్, క్లౌడ్ విభాగాల్లో రెండంకెల వృద్ధి నమోదు
- జెమినీ యాప్‌కు 650 మిలియన్లకు పైగా నెలవారీ యాక్టివ్ యూజర్లు
- క్లౌడ్ బ్యాక్‌లాగ్ 155 బిలియన్ డాలర్లకు చేరినట్టు వెల్లడించిన పిచాయ్



టెక్ దిగ్గజం, గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ చరిత్ర సృష్టించింది. తన చరిత్రలో తొలిసారిగా ఒకే త్రైమాసికంలో 100 బిలియన్ డాలర్ల (సుమారు రూ.8.80 లక్షల కోట్లు) ఆదాయాన్ని సాధించి సరికొత్త రికార్డు నమోదు చేసింది. సెర్చ్, క్లౌడ్, యూట్యూబ్ సహా అన్ని కీలక విభాగాల్లోనూ బలమైన రెండంకెల వృద్ధిని సాధించడం వల్లే ఇది సాధ్యమైందని ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటించారు.కంపెనీ 2025 మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి సందర్భంగా సుందర్ పిచాయ్ ఈ వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జెమినీ యాప్ నెలవారీ యాక్టివ్ యూజర్ల సంఖ్య 650 మిలియన్లు దాటింది. గత త్రైమాసికంతో పోలిస్తే జెమినీపై వచ్చే ప్రశ్నలు మూడు రెట్లు పెరిగాయి" అని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ కంపెనీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు.క్లౌడ్ విభాగం అద్భుతమైన పనితీరు కనబరిచిందని, ఏఐ ఆధారిత ఆదాయం దీనికి ముఖ్య కారణమని పిచాయ్ అన్నారు. "క్లౌడ్ - మిగతా 2 లో

## పాకిస్థాన్ వ్యోమగామిని గగనతలంలోకి తీసుకెళ్లనున్న చైనా




- చైనాకు చెందిన మానవ సహిత అంతరిక్ష కేంద్రం కీలక ప్రకటన
- పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్న చైనా
- పాకిస్థాన్ వ్యోమగామిని గగనతలంలోకి తీసుకెళ్లనున్న చైనా

## కోడూరులో పంటపొలాలను పరిశీలించిన పవన్ కల్యాణ్


మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు, వరదలకు



రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటపొలాలు దెబ్బతిన్నాయి. కోతకు వచ్చిన వరి పొలాలు నీటిపాలయ్యాయి. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురువారం కోడూరులో పర్యటించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటపొలాలను స్వయంగా పరిశీలించారు. పంటపొలాల్లోకి దిగి వరి పంటను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంట నష్టంపై వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ వారికి హామీ ఇచ్చారు.

## యువతకు ఉద్యోగాల గేట్‌వేగా 'నైపుణ్యం' పోర్టల్

- ప్రతి నెల జాబ్ మేళాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు
- నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు సహకారం
- శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధృవపత్రాల జారీ
- ఆర్టీజీఎస్‌తో విద్యార్థుల అవిష్కరణల అనుసంధానం
- నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలన్న ముఖ్యమంత్రి




యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్‌వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 నాటికి 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను ముఖ్యమంత్రి - మిగతా 2 లో

## తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశాం

**దాదాపు రూ.5265 కోట్లు నష్టం**

- మొంథా తుపాను ప్రాథమిక నష్టం అంచనా దాదాపు రూ.5265 కోట్లు అని సీఎం చంద్రబాబు వెల్లడించారు
- తుపాను వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లిందని సీఎం చంద్రబాబు అన్నారు
- తుపాను వల్ల రాష్ట్రంలో సంభవించిన నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- తుపాను ప్రభావాన్ని ముందుగా అంచనా వేయడం వల్లే నష్టనివారణ తగ్గిందని వెల్లడి
- ప్రభుత్వం సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూస్తుంటే కొందరు ఫేక్ పోస్టులు పెడుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం




మొంథా తుపాను ప్రాథమిక నష్టం అంచనా దాదాపు రూ.5265 కోట్లు అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పూర్తి స్థాయి నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేసి కేంద్రానికి పంపుతామని తెలిపారు. పటిష్ఠమైన సమాచార సాంకేతిక వ్యవస్థను 16 నెలల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. నీళ్లు ఎక్కడా నిల్వ లేకుండా డ్రైన్స్‌లోకి పంపగలిగామని తెలిపారు. ఎక్కడ నీరు నిలిచినా డ్రోన్లు, సీసీటీవీల ద్వారా గుర్తించి తొలగించగలిగామని అన్నారు. - మిగతా 2 లో

# సంపాదకీయం

## దయనీయుడు కాకూడదు!



మానవుడే మహనీయుడు, శక్తియుతుడు, యుక్తిపరుడు, మానవుడే మాననీయు'డంటాడు కవి ఆరుద్ర ఒక సినీ గీతంలో! సందేహమేముంది? ఆయనే అన్నట్టు, మంచిని తలపెడితే మనిషికి అడ్డే లేదు, దివిజ గంగ భువి దించిన భగీరథుడు మానవుడే, సృష్టికి ప్రతిసృష్టి చేయు విశ్వామిత్రుడు నరుడేబీ చంద్రలోకమైన, దేవేంద్రలోకమైన బొందితో జయించి భువికి తిరిగి రాగలిగినవాడూ మానవుడే! కానీ, అంతటి మహనీయుడు కూడా ఒక్కోసారి దయనీయుడైపోతాడు. ఎంతో ముందుకు చూడగలిగి కూడా తరచూ హ్రస్వ దృష్టికి లోనవుతాడు. పదిమందికీ మంచిని తలపెట్టేవాడు కూడా స్వప్రయోజనాన్ని మరిగి చివరికి సొంతానికే చేటు తెచ్చుకుంటాడు. సర్వతోముఖ వికాసం మనిషికి వరమే కానీ, తనకు తనే చెరుపు చేసుకునే బహుముఖ వైఫల్యం పెనుశాపం. అసాధారణ వర్షాల కారణంగా హిమాలయ ప్రాంత రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. హఠాత్తుగా అతివృష్టి, మెరుపు వరదలు, మట్టిపెళ్ళలు విరిగిపడటం వగైరా ఉత్పాతాల కారణంగా ఈ సంవత్సరం ఇప్పటికి దాదాపు మూడు వేల మంది మరణించారు, లక్షల కోట్ల విలువైన ఆస్తినష్టం సంభవించింది. అడ్డూ అదుపూ లేని పట్టణాభివృద్ధి, అడవుల నిర్మూలన, రోడ్ల నిర్మాణం, విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన మొదలైన అభివృద్ధి చర్యలను ఇందుకు కారణంగా పర్యావరణ వాదులు ఎత్తిచూపుతున్నారు. ఇటువంటివి లేని రోజుల్లో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగిన సంగతిని కొందరు ఉదాహరిస్తున్నారు. కారణమేమైనా ప్రాణనష్టం, ఆస్తినష్టం కళ్లముందు కటిక నిజాలు. పటిష్ఠమైన ముందస్తు హెచ్చరిక యంత్రాంగాన్ని ఇప్పటికీ ఏర్పరచుకోలేక పోవడం %-% దీనంతటి వెనుకా మహనీయుడైన మానవుడి పరంగా చెప్పుకోవలసిన ఒకానొక వైఫల్యం. దీనికితోడు, దేశంలో ప్రకృతి విపత్తులకు గురికాగల ప్రాంతాల గురించిన గణాంకాలు గుండె గుభేలుమనిపిస్తాయి. ఏకంగా 27 రాష్ట్రాలూ, కేంద్ర పాలిత ప్రాంతాలూ ఇందులోకి వస్తాయి. వ్యవసాయ యోగ్యమైన 68 శాతం భూమి ఏ క్షణంలోనైనా అనావృష్టికి గురికావచ్చు, 15 శాతం ప్రాంతంలో ఉన్నట్టుండి రాళ్ళవర్షం కురవచ్చు, 12 శాతం ప్రాంతంలో మెరుపు వరదలు సంభవించవచ్చు. ఈ విపత్తులు ఏటా పెరగడమే తప్పే తగ్గే అవకాశం లేదట! శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిలో మానవుడి బుద్ధి ఎంతో చురుగ్గా పని పనిచేయడం ఎంతైనా శ్లాఘనీయమేబీ అభివృద్ధిని ప్రజలకు మరింత సుఖమయ జీవన యోగ్యంగా మలచే దిశగా శరవేగంతో కదలడమూ అభినందనీయమేబీ కానీ, దానిని అంటిపెట్టుకుని వచ్చే సమస్యల నివారణలో మాత్రం అతని అడుగు చురుగ్గా పడటం లేదు. దాంతో అభివృద్ధి అస్తవ్యస్తానికీ, అభద్రతకూ చిరునామా అవుతోంది. దేశంలోని మహా నగరాలలో రోడ్ల పరిస్థితే ఇందుకు మరో ఉదాహరణ. ఆయా నగరాలలో జనాభా పెరుగుదలా, కొత్త జనావాసాల విస్తరణా, రాకపోకల అవసరాలూ, వాహనాల పెంపూ విమాన వేగాన్ని అందుకున్నాయిబీ కానీ, ఆ దామాషాలో రోడ్ల నిర్వహణా, ఇతర వసతుల కల్పనలో ప్రభుత్వాల ప్రణాళికలు ఎడ్లబండి వేగంతో నడుస్తున్నాయి. అనేక నగరాలలో రాకపోకల రద్దీ ఎంతటి సమస్యాత్మక స్థాయికి చేరిందంటే, జనం గంటల తరబడి కాలాన్ని ట్రాఫిక్ జామ్ లోనే గడపవలసి వస్తోంది, ఎంతో విలువైన ఉత్పాదక సమయం రోడ్లపాలైపోతోంది. రకరకాల జీవనోపాధి పనుల మీద తిరిగే జనాలను అది మానసికంగా విపరీతమైన ఒత్తిడికి గురిచేసి ఆర్థిక సమస్యలతోపాటు ఆరోగ్య సమస్యలనూ తెచ్చిపెడుతోంది. ఈ ఏడాది తొలి అయిదారు మాసాల్లోనే దేశవ్యాప్తంగా నగరాల రోడ్లపై సంభవించిన దుర్ఘటన మరణాలు వేలసంఖ్యను దాటిపోయాయి. అయినాసరే, పౌరరవాణా సదుపాయాల అభివృద్ధీ వగైరాలు కాగితాల దశను దాటి కార్యరూపం ధరించడానికి ఏళ్లూపూళ్లూ పట్టిపోతోంది. మొత్తంమీద కవి చెప్పినట్టు గ్రహరాశుల నధిగమించి ఘనతారల పథము తొక్కగలిగిన మహనీయుడే తన లోకాన్ని సర్వతోభద్రంగా మార్చుకోవడంలో విఫలమవుతున్నాడు. మనిషి జైత్రయాత్రలో ఎక్కడో అడుగు తడబడి అపజయపు దారి పడుతోంది. తనను దయనీయుడిగా రూపుకట్టే ఆ తడబాటును సరిదిద్దుకుని మహనీయుడన్న ఖ్యాతి నిలుపుకోవడం మనిషి తక్షణావసరం

## ఏఐతో అదరగొట్టిన గూగుల్ ఆదాయంలో ఆల్ టైమ్ రికార్డ్!

**మొదటిపేజీ తరువాయి –** బ్యాక్‌లాగ్ గత క్వార్టర్‌తో పోలిస్తే 46 శాతం పెరిగి 155 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే గూగుల్ వన్, యూట్యూబ్ ప్రీమియం వంటి పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ల సంఖ్య 300 మిలియన్ల మార్కును దాటింది" అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 40 భాషల్లో ప్రారంభించిన 'ఏఐ మోడ్'కు రోజూ 75 మిలియన్ల మంది యాక్టివ్ యూజర్లు ఉన్నారని, ఇది సెర్చ్ ప్రశ్నల పెరుగుదలకు దోహదపడుతోందని ఆయన పేర్కొన్నారు. గూగుల్ సర్వీసెస్ ఆదాయం ఈ త్రైమాసికంలో 14 శాతం వృద్ధితో 87 బిలియన్ డాలర్లకు చేరిందని గూగుల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఫిలిప్ షిండ్లర్ తెలిపారు. సెర్చ్, యూట్యూబ్ విభాగాల్లో నమోదైన వృద్ధి దీనికి కారణమని చెప్పారు. గూగుల్ సెర్చ్ ఆదాయం 15 శాతం పెరగ్గా, రిటైల్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలు ప్రధాన పాత్ర పోషించాయని వివరించారు. యూట్యూబ్ ప్రకటనల ఆదాయం కూడా 15 శాతం పెరిగింది. ఏఐ ఓవర్‌వ్యూస్, ఏఐ మోడ్ వంటి కొత్త ఫీచర్లపై పెడుతున్న పెట్టుబడులు వాణిజ్యపరమైన ప్రశ్నలను పెంచి, ఆదాయాన్ని ఆర్జించడానికి మరిన్ని అవకాశాలను సృష్టిస్తున్నాయని ఆయన అన్నారు.ం

## పాకిస్థాన్ వ్యోమగామిని గగనతలంలోకి తీసుకెళ్లనున్న చైనా

**మొదటిపేజీ తరువాయి –** పాకిస్థాన్ వ్యోమగామిని అంతరిక్షంలోకి పంపేందుకు చైనా సన్నద్ధమవుతోంది. ఈ మేరకు చైనా మానవ సహిత అంతరిక్ష కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. తమ దేశ వ్యోమగాములతో కలిసి పాకిస్థాన్ వ్యోమగామిని అంతరిక్షంలోకి తీసుకు వెళ్ళనున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొంది. పాకిస్థాన్ అంతరిక్ష కేంద్రం ఎంపిక చేసిన ఇద్దరు వ్యోమగాములు చైనా వ్యోమగాములతో కలిసి శిక్షణ తీసుకుంటారని ప్రతినిధి జాంగ్ జింగ్బో తెలిపారు. వారిలో ఒకరిని పెలోడ్ స్పెషలిస్ట్‌గా స్వల్పకాలిక అంతరిక్ష ప్రయాణ మిషన్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఆ మిషన్ సమయంలో పాక్ వ్యోమగామి శాస్త్రీయ ప్రయోగాలతో పాటు సాంకేతిక ప్రదర్శనలకు సంబంధించి చైనా వ్యోమగాములకు సహాయం అందిస్తారని ఆయన వివరించారు. 2030 నాటికి చంద్రుడిపైకి తమ వ్యోమగామిని దింపేందుకు సిద్ధంగా ఉన్నామని జింగ్బో పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో అగ్రగామిగా ఉండాలనే లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వ్యోమగాముల బృందాన్ని త్వరలో ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

## అజారుద్దీన్ మంత్రి పదవికి బీజేపీ బ్రేకులు

**మొదటిపేజీ తరువాయి –** అజారుద్దీన్‌తో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో బీజేపీ నేతలు అప్రమత్తమయ్యారు. బీజేపీ సీనియర్ నేత మర్రి శశిధర్



రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి శంకర్ తదితరులు గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు ఎలాంటి అనుమతులు మంజూరు చేయవద్దని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ అభ్యంతరాలను తెలియజేశారు.


# తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశాం

**మొదటిపేజీ తరువాయి –** ఒకప్పుడు చెట్టు కూలితే తొలగించేందుకు రోజుల తరబడి సమయం పట్టేదని కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండా గంటల వ్యవధిలోనే సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు.

**తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష**

రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టం ద్వారా కాటమనేని భాస్కర్ బృందం కనబర్చిన పనితీరు అభినందనీయమని కొనియాడారు. మొత్తం సిబ్బంది అద్భుత పనితీరు కనబరిచారని ప్రశంసించారు. తుపాను నష్ట తీవ్రత తగ్గించే అంశంపై మంత్రులు క్షేత్ర స్థాయిలో, ఆర్టీజీఎస్ నుంచి మంత్రులు లోకేష్, అనిత ఎప్పటికప్పుడు పర్యవేక్షించారని వివరించారు. ఇప్పటికీ 35 మండలాల్లో వర్షం పడలేదని 37 కరవు మండలాలు నమోదయ్యాయని సీఎం వెల్లడించారు. నదుల అనుసంధానం జరిగితే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ తుపాను వల్ల ఎక్కువ నష్టం బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో ఉందని చెప్పారు.

**120 పశువులు మృతి:** వచ్చే విపత్తును ఆపలేం కానీ ప్రాణ నష్టం జరగకుండా ఎన్ని చర్యలు చేపట్టాలో అన్ని చేపట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు. తుపాను వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లిందని అన్నారు. అలానే దీని వల్ల వ్యవసాయరంగానికి, ఆర్అండ్‌బీకి భారీగా నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇంకా తుపాను వల్ల ఎవరూ చనిపోలేదని కానీ 120 పశువులు మృతి చెందాయని వెల్లడించారు. ఈ తుపాను వల్ల ఆర్అండ్‌బీకి ఎక్కువ నష్టం వాటిల్లిందని కానీ



నీటిపారుదల శాఖకు సంబంధించి ఈసారి నష్టం తక్కువేనని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో డ్యామ్‌లు కొట్టుకుపోయాయని సీఎం విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టు గేట్లు పని చేయలేదని ఎక్కడా ఫిర్యాదు లేదని, మా అప్రమత్తత వల్ల నీటిపారుదల శాఖకు నష్టం తక్కువ వాటిల్లిందని అన్నారు.

శాఖల వారీగా నష్టం వివరాలు:

రాష్ట్రవ్యాప్తంగా రూ.5,265 కోట్లు నష్టం (ప్రాథమిక అంచనా)

వ్యవసాయరంగానికి రూ.829 కోట్లు

హార్టికల్చర్‌కు రూ.39 కోట్లు

మత్స్యరంగానికి రూ.1,270 కోట్ల

ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్లు

నీటిపారుదలశాఖకు రూ.207 కోట్లు

**సిబ్బందిని కొనియాడిన సీఎం:** రాష్ట్రవ్యాప్తంగా సిబ్బంది అందరూ నిబద్ధతతో పని చేశారని ఇది చాలా సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు పడుతున్నా కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారని కొనియాడారు. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు కానీ ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని సీఎం అన్నారు. మ్నోంథా తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేయడం వల్లే నష్టనివారణ తగ్గిందని, ఓ పద్ధతి ప్రకారం సాంకేతికతను సక్రమంగా వినియోగించామని తెలిపారు. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు వచ్చేది కాదు కానీ ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగిన 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగిందని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఫేక్ పోస్టులపై ఆగ్రహం :** ప్రభుత్వం సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూస్తుంటే కొందరు ఫేక్ పోస్టులు పెడుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం కూడా వారికి ఇష్టం లేనట్టు ఉందని విమర్శించారు. శాటిలైట్ ఇమేజ్?ల ఆధారంగా పరిస్థితిని అంచనా వేశామన్నారు. గతంలో గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చారని ప్రశంసించారు. వారందరికీ అభినందనలు తెలిపారు.

# యువతకు ఉద్యోగాల గేట్‌వేగా 'నైపుణ్యం' పోర్టల్

**మొదటిపేజీ తరువాయి –** ఆదేశించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలని అన్నారు. గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు. క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని, స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తం 15 క్లస్టర్ల ద్వారా పరిశ్రమలకు మానవ వనరులను అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానంపై ఆస్ట్రేలియాలో అధ్యయనం చేసి అమలు చేస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా 'నైపుణ్యం' పోర్టల్‌ను తీర్చిదిద్దాలన్నారు. అభ్యర్థులు ఏ రంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలో ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు.

**అన్ని శాఖలు, విభాగాల డేటా అనుసంధానం**

ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,44,000 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నైపుణ్యం పోర్టల్ నుంచి ఏఐ ద్వారా అభ్యర్థులు తమ రెజ్యూమ్‌ను రూపొందించుకునే వెసులుబాటు కల్పించినట్టు వెల్లడించారు. వాట్సప్ ద్వారా ఉద్యోగావకాశాల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అన్ని శాఖలు, విభాగాల డేటా బేస్‌ను సమీకృతం చేసి నిజమైన నిరుద్యోగులను గుర్తిస్తున్నామని అధికారులు వివరించారు. ఎక్కడ, ఏ రంగంలో శిక్షణ అందిస్తున్నాం, జాబ్ మేళాలు ఏ ప్రాంతంలో నిర్వహిస్తున్నాం, ఏయే సంస్థల్లో ఎలాంటి ఉద్యోగ ఖాళీలు ఉన్నాయనే దానిపై పోర్టల్ నుంచి అభ్యర్థులకు సమాచారం అందేలా తీర్చిదిద్దామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఉద్యోగార్థులు ఇంటర్వ్యూలకు సిద్ధమయ్యేలా ఏఐ సిమ్యులేటర్ సైతం నైపుణ్యం పోర్టల్‌లో అందుబాటులో ఉందన్నారు.

**విదేశీ భాషల్ని నేర్చుకునేలా శిక్షణ**

'పోర్టల్‌లో ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇంజినీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు, వివిధ విద్యా సంస్థలతో పరిశ్రమలు, సంస్థలను



అనుసంధానించాలి. విద్యా సంస్థలకు ఫ్యూచర్ ట్రెండ్స్ తెలిసేలా చేయాలి. ప్లేస్మెంట్ వివరాలనూ ట్రాకింగ్ చేసేలా ఉండాలి. స్కిల్ టెస్టింగ్‌కు కూడా అవకాశం కల్పించాలి. పాఠశాల స్థాయిలో విద్యార్థుల నూతన ఆవిష్కరణలను మరింత ఉన్నతీకరించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అనుసంధానించాలి. విదేశాల్లో ఉద్యాగావకాశాలు సులభంగా పొందేందుకు వీలుగా ఆయా దేశాల స్థానిక భాషలను నేర్చుకునేలా శిక్షణ అందించాలి. ఏపీ ఎన్ఆర్టీ ద్వారా ఉద్యోగ సమాచారం పొందేలా చూడాలి. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఏపీలో యువత అందరికీ ఏ రంగంలో నైపుణ్యం కావాలో దానికి సంబంధించిన శిక్షణ, ప్రస్తుతమున్న సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేలా పునఃశిక్షణ, ఉత్తమ శిక్షణ అందించాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

## హరీశ్ రావు ఇంటికి వెళ్లి పరామర్శించిన కవిత



**మొదటిపేజీ తరువాయి –** కాసేపు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అయితే, ఈ పరామర్శకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. సత్యనారాయణరావు అంత్యక్రియలకు కవిత హాజరుకాలేదు. దీంతో హరీశ్ తో ఆమెకు ఉన్న విభేదాల కారణంగానే రాలేదంటూ రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో, మూడు రోజుల తర్వాత కవిత స్వయంగా హరీశ్ ఇంటికి వెళ్లి పరామర్శించడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో కవిత... హరీశ్ పై తీవ్రమైన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలపై హరీశ్ నేరుగా స్పందించకపోయినా, తన ప్రస్థానం తెరిచిన పుస్తకం అంటూ పరోక్షంగా సమాధానమిచ్చారు. ఆ వివాదం తర్వాత హరీశ్ ఇంటికి కవిత వెళ్లడం ఇదే మొదటిసారి.

## కేంద్ర సహకారంతో రైతులను ఆదుకుంటాం




**మొదటిపేజీ తరువాయి –** పర్యటించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలని ఇక్కడ పర్యటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని బాధ్యతగా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలని, భారీ వరదలకు జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతున్న వరదల

**రెండో ప్రమాద హెచ్చరిక జారీ**

**ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు**

**ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 5,38,867 క్యూసెక్కులు**

**కృష్ణా నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

ఎగువన కురిసిన భారీ వర్షాలకు కృష్ణా, ఉపనదులకు భారీ వరద వస్తోందని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరదను ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. గురువారం ప్రకాశం బ్యారేజీకి 6 నుంచి 6.5 లక్షల క్యూసెక్కులకు పైగా వరద వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. ఈక్రమంలో దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. కృష్ణా డెల్టా పరిధిలో అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ మందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**ఆ జిల్లాల్లో అధిక వర్షాలు :** ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వాగులు పొంగుతుండటంతో ఆయా జిల్లాల కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గుండ్లకమ్మ నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు వాగులు, కాలువ గట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.



ప్రస్తుతం అధికారులు ప్రకాశం బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 5,38,867 క్యూసెక్కులుగా ఉంది. దీంతో కృష్ణా నదీ తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. "ఎగువ నుంచి భారీ వరద వస్తుండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద వస్తే దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తాం. క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలి. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో వాగుల ఉద్ధృతి దృష్ట్యా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలి. బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో వాగుల ఉద్ధృతి దృష్ట్యా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలి. అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో వాగుల ఉద్ధృతి దృష్ట్యా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలి. గుండ్లకమ్మ నుంచి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నాం. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. ఏలేరు రిజర్వాయర్‌కు వరద తగ్గుముఖం పట్టింది. రిజర్వాయర్‌కు 30 వేల క్యూసెక్కులు చేరినా ఎలాంటి ప్రమాదం లేదు. రేపటికి వరద తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నాం. తెలంగాణలో భారీ వర్షాల వల్ల వరద ప్రభావం పెరుగుతోంది." – నిమ్మల రామానాయుడు , జలవనరుల శాఖ మంత్రి

**కృష్ణా ఉప నదుల్లో భారీగా వరద ప్రవాహం:** మరోవైపు కృష్ణా నది ఉప నదుల్లో భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ ప్రాంతంలో వర్షాలకు కృష్ణా నది ఉప నదుల్లోకి వరద చేరుతోంది. ప్రకాశం బ్యారేజీకి ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 5,38,867 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి ఇన్‌ఫ్లో నేడు 6 లక్షల క్యూసెక్కులు దాటే అవకాశం ఉంది. వరద వేగంగా పెరుగుతున్న దృష్ట్యా అప్రమత్తమైన జలవనరుల శాఖ సంబంధిత అన్ని విభాగాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అవసరమైన భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని అభ్యర్థించింది. ప్రకాశం బ్యారేజ్ నుంచి దిగువకు నీటిని విడుదల చేస్తుండటంతో, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తం అయ్యారు. గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాటూరు వద్ద నల్లమడ వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. కట్టలు ఎత్తు తక్కువగా ఉన్నచోట పొంగి ప్రవహిస్తుండటంతో కొండపాటూరులో వరద నీరు పొలాలను ముంచెత్తింది. అదే విధంగా అప్పాపురం గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టింది. వరద పెరిగితే కట్టలు తెగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అధికారుల తీరు అద్భుతం

**బోటును ఒడ్డుకు చేర్చడంతో సంగం బ్యారేజీకి పెను ముప్పు తప్పింది**

అధికారుల ముందస్తు చర్యలతో నెల్లూరులోని సంగం బ్యారేజీకి ముప్పు తప్పిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మొంథా తుఫాను నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ, సంగం బ్యారేజీకి కొట్టుకువచ్చిన 35 టన్నుల భారీ బోటును ఒడ్డుకు చేర్చడంలో అధికారుల చూపిన చొరవ అభినందనీయమని ఆమె అన్నారు. సకాలంలో స్పందించి బోటు కారణంగా బ్యారేజీకి ప్రమాదం సంభవించకుండా కలెక్టర్, జిల్లా అధికారులు వెంటనే స్పందించారని ఆమె కొనియాడారు. తద్వారా సంగం బ్యారేజీ ప్రమాదానికి గురికాకుండా చర్యలు తీసుకున్నారని వంగలపూడి అనిత తెలిపారు.

**ఏం జరిగిందంటే?**

సంగం బ్యారేజీ వద్ద జరిగిన ఘటన అందరినీ ఆందోళనకు గురి చేసింది. నదిలో లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో, 30 టన్నుల బరువున్న ఇసుక బోటు లంగరు తెగిపోయి నేరుగా బ్యారేజీ గేట్ల దిశగా దూసుకొచ్చింది. ఒకవేళ ఆ భారీ బోటు వరద ఉద్ధృతికి బ్యారేజీని ఢీకొంటే, 85 గేట్లతో నిర్మితమైన సంగం బ్యారేజీ ఉనికి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉండేది. లక్షలాది ఎకరాల ఆయకట్టుకు నీరందించే ఈ ప్రాజెక్టుకు నష్టం వాటిల్లితే పరిస్థితి ఊహించలేనంత తీవ్రంగా ఉండేది. ఈ విషయం తెలియగానే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ డా. అజిత వజ్రేంద్ర వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. 30 మంది ఎన్డీఆర్ఎఫ్, 30 మంది ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 100 మంది పోలీస్, భద్రతా దళ సిబ్బంది, కృష్ణపట్నం పోర్టు గస్తీ బృందం, ఫైర్, ఇరిగేషన్ అధికారుల బృందం సమన్వయంతో పనిచేసి భారీ ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టారు. తాళ్ల సహాయంతో బోటును ఒడ్డుకు చేర్చారు.



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

శుక్రవారం 31 -10 - 2025

# మొంథా తుఫాన్ ఉధృతికి పంట నేలమట్టం

## కన్నీరు పెట్టిన అన్నదాతలు



**కొత్తగూడ తెలంగాణ సేన.** : మండలంలో ని ఓటాయి లో తుఫాన్ ఉధృతికి వందల ఎకరాలు ప్రధాన వరి పంట నేలమట్టం కావడంతో అన్నదాతలు అలమటించి కన్నీరు పెట్టారు ప్రధాన వ్యవసాయ వరి పంటతోపాటు మొక్కజొన్న ధాన్యం ఆరబోయేగా వరద ఉధృతికి పూర్తిగా కొట్టుకుపోయినది చేతికి వచ్చిన పంటలు నీళ్ల పాలు కావడంతో చేసేది ఏమీ లేక కన్నీరు పెట్టిన రైతన్నలు తక్షణమే విపత్తు జరిగిన గ్రామాలను సందర్శించి దెబ్బతిన్న పంట పొలాలను సర్వే చేసి ప్రభుత్వపరంగా అన్నదాతలను ఆదుకోవాలని రైతన్నలు తెలిపారు.

# మంత్రి జూపల్లిని నిలదీసిన- వృద్ధురాలు 4 వేల పెన్షన్ ఎక్కడ..



**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి వర్గమంతా ప్రచారంలో మునిగి తేలుతుంది. ఒక్కో డివిజన్‌కు ఇద్దరు మంత్రుల చొప్పున ప్రచారం సాగిస్తున్నారు. అయితే మంత్రులకు ప్రచారంలో చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి వర్గమంతా ప్రచారంలో మునిగి తేలుతుంది. ఒక్కో డివిజన్‌కు ఇద్దరు మంత్రుల చొప్పున ప్రచారం సాగిస్తున్నారు. అయితే మంత్రులకు ప్రచారంలో చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై ప్రజలు మంత్రులను నిలదీస్తున్నారు. పెన్షన్లు ఎక్కడ..? తులం బంగారం ఏమైంది..? ఉచిత కరెంట్ ఎక్కడ..? అని నిలదీస్తుంటే మంత్రులు నీళ్లు నములుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పలేక.. తడబడుతూ సంబంధం లేని సమాధానాలు ఇస్తూ మంత్రులు దాట వేస్తున్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం బాలుడు మృతి:



**తెలంగాణ సేన న్యూస్** :మిడ్జిల్ .విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పసి బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని బొయిన్పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం. పిట్టల రామకృష్ణ కొడుకు మూడు సంవత్సరాల బాబు ఇంటి సమీపంలో ఆడుకుంటూ కరెంటు స్తంభం కోసం తీసిన గుంతలో పడి మృతి చెందాడు. బాబు చుట్టుపక్కల కనిపించడంతో కుటుంబ సభ్యులు ఆందోళన పడ్డారు. ఇంటి సమీపంలో ఉన్న గుంతలో పడి మృతి చెందినట్లు గుర్తించారు. విద్యుత్ అధికారులు స్తంభాల కోసం తీసిన గుంతలను పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో నీరు గుంతలో నిల్వ ఉండడంతో బాలుడు ఆడుకుంటూ వెళ్లి నీటి గుంతలో పడి మృతి చెందాడు. గుంతలు పూడ్చకుండా నిర్లక్ష్యక వివరించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

# తుఫాన్ ఉధృతి కి ఐలబోయిన శ్రీను ఇల్లు నేలమట్టం

## 3,000 రూపాయలు నగదును తక్షణ సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి & క్లస్టర్ ఇంచార్జి బిట్ల శ్రీనివాస్



**కొత్తగూడ తెలంగాణ సేన** :మండలంలోని తిమ్మాపూర్ కు చెందిన ఐలబోయిన శ్రీను రాత్రి కురిసిన భారీ వర్షానికి వారి గృహం ( ఇల్లు ) పూర్తిగా కూలిపోయినది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి %ఁ% క్లస్టర్ ఇంచార్జ్ బిట్ల శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబానికి సానుభూతిని తెలిపి తాత్కాలిక 3000 రూపాయలు నగదు ఆర్థిక సహాయాన్ని అందించిన బిట్ల శ్రీనివాస్ ఇట్టి విషయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కు తెలియజేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకం ఇందిరమ్మ ఇల్లు రెండవ విడతలో వీరికి సాంక్షన్ చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దని హామీ ఇచ్చి మనోధైర్యాన్ని కల్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టి సాంబయ్య గట్టి సుధాకర్ రమ దేవేంద్ర దొర పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గూడ మండలం లోని రైతు సోదరులకు ముఖ్య గమనిక



**కొత్తగూడ తెలంగాణ సేన :** మొంథా తుఫాన్ ప్రభావం వలన కలిగిన అపార నష్టాన్ని నివారించుటకు రైతులు ప్రస్తుతం తీసుకోవలసిన జాగ్రత్తలు వరి పంట గింజ గట్టి పడే దశ, కోత దశలో ఉండటం వల్ల కిందపడిపోవచ్చు. వరిపైరు నేలకొరిగితే ధాన్యం మొలకెత్తకుండా పొలం నుంచి మురుగు నీటిని వీలైనంత త్వరగా తీసివేయాలి. నేలకొరిగిన పంటను జడలు కట్టి నిటారుగా నిలబెట్టాలి.దాన్యం మొలకెత్తకుండా 5శాతం సోడియం క్లోరైడ్ (సాధారణ ఉప్పు) ద్రావణాన్ని పిచికారీ చేయాలి.భారీ వర్షాల నేపథ్యంలో పంటలకు ఎరువులు వేయొద్దు. వరి కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలి.కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కుప్పగా చేర్చి టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ తెలిపారు.

**పత్తి పంట**

తుపాను హెచ్చరికల నేపథ్యంలో పత్తితీతను వాయిదా వేసుకోవాలి.నల్లరేగడి నేలల్లో తేమ ఎక్కువ రోజులు నిలిచి కుళ్లిపోయే ప్రమాదముంది. వర్షం నీటిని త్వరగా బయటికి పంపించాలి.ఇప్పటికే తీసిన పత్తిని తడవకుండా చూసుకోవాలి.అధిక తేమ వల్ల కాయలు కుళ్లిపోతాయి. దూది రంగుమారి నాణ్యత దెబ్బతింటుంది. దీని నివారణకు ప్రొపికొనాజోల్ 200మిల్లీలీటర్లను ఎకరా నికి పిచికారీ చేయాలి. వర్షాలు తగ్గిన తర్వాత ఆకులపై మచ్చలు ఏర్పడితే బోరాక్స్ 1.5 గ్రాములను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. తడి వాతావరణం వల్ల పచ్చదోమ, తెల్లదోమ వంటి రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

# అయ్యప్ప స్వామి ఆలయ దశమ వారోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ... ముహ్వా విజయబాబు స్వామి



**తెలంగాణ సేన..** అరుణ్ ప్రశాంత్ ప్రతినిధి..సత్తుపల్లి: జేవీర్ పార్క్ ఎదురుగా ఉన్న హరిహరాత్మజ అయ్యప్పస్వామి ఆలయం నందు జరిగిన ప్రత్యేక పూజ, అనంతరం అన్నదాన కార్యక్రమము లో పాల్గొన్న టీజీఐడీసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు స్వామి సత్తుపల్లి: ఈ రోజు పట్టణం లో జేవీర్ పార్క్ ఎదురుగా ఉన్న హరిహరాత్మజ అయ్యప్పస్వామి ఆలయం దశమ వార్షికోత్సవం సందర్భంగా టీజీఐడీసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు స్వామి చేతులమీదుగా ప్రత్యేక పూజ, అనంతరం అన్నదాన కార్యక్రమము వైభవం గా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ, అయ్యప్ప స్వాములు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగినది.

# మొంథా తుఫానుతో నష్టపోయిన రైతంగాన్ని ఆదుకునే భాధ్యత ప్రభుత్వనీదే..

## ఎకరానికి 25 వేల రూపాయల పంట నష్ట పరిహారం చెల్లించాలి

## నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన** : యూరియా కొరతతోనే నష్టపోయిన రైతులను నిండా ముంచిన తుఫాను. నష్టపోయిన రైతులలో దైర్యం నింపనడానికి కనీసం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లలేని దౌర్భాగ్య స్థితిలో ఉంది ఈ ప్రభుత్వం, మార్క్ ఫెడ్, సీసీఐ కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడంతోనే రైతులు పంటలను కోతకు వచ్చిన కూడా చెలలో ఉండటం వాల్ల తుఫాను ప్రభావంతో ఇలాంటి నష్టాలు జరుగుతున్నాయి.. దీనికి ప్రభుత్వమే పూర్తి భాధ్యత వహించాలి. అసమర్ధ పాలనలో అనేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. - గత బిఆర్ఎస్ పాలనలో పంట నష్టపోయిన రైతును రెండు సార్లు స్వయానా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయానా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు దైర్యం నింపి ఎకరాకు 10000 పది వేల రూపాయల పంట నష్ట పరిహారాన్ని అందించాము. తుఫాను వల్ల నష్టపోయిన పంటలను నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆరు మండలాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులు ధైర్యాన్ని నింపి భరోసా కల్పించారు. - క్రాఫ్ట్ బుకింగ్ పోర్టల్ లో నమోదు చేసిన పంటల ప్రకారంగా రైకంగానికి ప్రతి ఎకరాకు 25000 ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సందర్భంగా డిమాండ్ చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలుగా అకాల వర్షాలతో పంటలు నష్టపోయినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారాన్ని అందించలేదు.నష్టపోయిన రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతుల పక్షాన ఎలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.

# జూబ్లీహిల్స్ ప్రచారంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.. మట్టా దయానంద్




**తెలంగాణ సేన ప్రతినిధి అరుణ్ ప్రశాంత్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వాకిటి శ్రీహరి తో కలిసి ప్రచారంలో పాల్గొన్న శాసనసభ్యులుమాలోత్ రాందాస్ నాయక్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నవీన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి తో కలిసి ఓటు అభ్యర్థిస్తున్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ వారితోపాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మట్ట దయానంద్ గారు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూలి.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయం తధ్యమని ఆ వాతావరణం ఎక్కడ కనిపిస్తుందని అదేవిధంగా రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎలా అయితే కట్టుబడి ఉందో అదే విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజా ఆదరణ మద్దతు మెండుగా ఉందని ఖచ్చితంగా మేము బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఆగదని కచ్చితంగా మేము గెలుస్తామని అదేవిధంగా ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించుకుంటూ ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు అదేవిధంగా ఈరోజు మేము కొన్ని హొటల్స్ లో మరియు ఇళ్ల దగ్గరికి వెళ్ళినప్పుడు వారి యొక్క ఆదరణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుస్తాడని భరోసాని మాకు కల్పించారు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుస్తున్నాడని తెలియజేశారు... కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ప్లకార్డులు పట్టుకొని బ్రోచర్లు పంచుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించినారు....

# రైతులను వెంటాడుతున్న.మొంథా తుఫాన్

## ధాన్యం,, పత్తి కి భారీ వర్షాలతో భారీగా దెబ్బ

## రైతన్నలు కోలుకోలేని స్థితికి తీసుకొచ్చిన మొంథా తుఫాన్

## కోట్లాది రూపాయల విలువ చేసే దాన్యం, పత్తి నీటి పాలు

## కంటతడి పెడుతున్న కర్షకుడు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష నాయకుల సందడి

## రైతులను పట్టించుకునే నాథుడు కరువు

## స్థానిక సంస్థ ఎన్నికల్లో తమ శక్తి ఏందో చూస్తాం అన్నదాతల హెచ్చరిక





**తెలంగాణసేన:** ఆగస్టు 24 తేదీ నుంచి ప్రారంభమైన భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రాన్ని అతలా కుతలం చేస్తుంది. ఒకవైపు పంట నష్టం, మరొకవైపు ఆస్తి నష్టం, ఇంకొక వైపు ప్రాణ నష్టం జరుగుతూనే ఉంది. ఎడతెరిప లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ నష్టాన్ని మిగిలిస్తుంది. ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని పండించిన పంట చివరికి చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు వెంటాడుతూనే ఉన్నాయి. కొన్నిచోట్ల ధాన్యం కోసి ఆరబెడితే భారీ వర్షాల వల్ల తడిసి ముద్ద చేస్తున్నాయి. మరొకపక్క పత్తి భారీ వర్షాలకు నల్లగా మారి పనికిరాకుండా పోవడంతో కర్షకుడు కంటతడి పెడుతున్నారు. వీరికి ఆదుకోవాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్షాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం ఒకరి మించి ఒకరు కోట్లాది రూపాయలు గుమ్మరిస్తూ తమ అభ్యర్థుల గెలుపు కోసం పాకలాడుతున్నారే తప్ప, అన్నదాత గోస పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఒకపక్క ధాన్యం తడవకుండా, అవసరమైన తాడిపత్రిలో రైతులకు అందజేయాలని సూచిస్తున్నప్పటికీ, కింది స్థాయి అధికారులు, ఒక ధాన్యం కొనుగోలు కేంద్రానికి కేవలం 20 తాటిపత్రిలో అందజేస్తూ చేతులు ఎత్తేస్తున్నారు. ఏమైనా అంటే తమకు పై అధికారుల నుంచి ఆదేశాలు ఉన్నాయి , 20 మాత్రమే ఇస్తామని చెప్పుకోవస్తున్నారు. వందలాది మంది రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెడితే వారికి కావలసిన తాడిపత్రిలో అందజేయడంలో పూర్తిగా అధికార యంత్రం విఫ్లమైంది. సర్కారు సైతం పట్టించుకోవడం లేదు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరంగల్ పట్టణంలో 45 కాలేజీలు జల దిబ్బందమయ్యాయి. వరంగల్ లో ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది ముమ్మర సహాయక చర్యలు చేపడుతుంది. వరంగల్ నగర పరిధిలో 9 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. హనుమకొండలో మూడు పునరవాస కేంద్రాలు ఏర్పాటు చేసిన బల్దియ. 200 మందిని పునరవాస కేంద్రాలకు తరలించిన ఎస్డిఆర్ఎఫ్ బృందం. వరంగల్ లో 7 ప్రత్యేక బృందాల ద్వారా వరద సహాయక చర్యలు. హనుమకొండ జిల్లా వడ్డేపల్లి చెరువు నుంచి భారీగా వరద నీరు. జవహర్ నగర్ కాలనీ, గోపాలపురం కాలనీలోకి చేరిన వడ్డేపల్లి చెరువు నీరు. జలదిబ్బందల్లో ఈ కాలనీలు. వరంగల్ భద్రకాళి ప్రాంతానికి రాకపోకలు నిలిపివేసిన పోలీస్ శాఖ. భద్రకాళి గుడి నుంచి పాలిటెక్నిక్ కాలేజీ వరకు రోడ్లు జలమయమయ్యాయి. వరంగల్ పట్టణంలోని నీట మునిగిన భద్రకాళి రోడ్డులోని సరస్వతి ఆలయం. వరంగల్ ఔటర్ రోడ్లో సాంఘిక సంక్షేమ హాస్టల్ చుట్టూ ముట్టేసిన వరద నీరు. హాస్టల్ లోని 400 మంది విద్యార్థులను పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు. వరంగల్ ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి కొండ సురేఖ. పలు కాలనీలో వరద పరిస్థితిని పరిశీలించిన మంత్రి కొండ సురేఖ. వరద బాధితులకు తాగునీరు, పాలు, ఆహారం అందజేసిన మంత్రి కొండ సురేఖ. కాలనీవాసులు తమ గోడును మంత్రి ముందు వినిపించారు. తమకు అండగా నిల్వాలని మంత్రి కొండ సురేఖ ముందు కంటతడి పెట్టారు. హన్మకొండ లో కాంటాత్మకూర్ వద్ద వాగు ఉధృతికి వాహనాలు దారి మల్లింపు. హనుమకొండ జిల్లా కటాక్షకు పూర్ చెరువు వద్ద నుంచి భారీగా వరద నీరు ప్రజల ఇబ్బందులు. నిజామాబాద్ జిల్లాలో పలు మండలాల్లో బుధవారం రాత్రి భారీ వర్షం. నిజామాబాద్ గ్రామీణ, డిచ్పల్లి, ధర్పల్లి, మోపాల్, సిరికొండ, ఇందల్వాయి, జక్రంపల్లి మండలాల్లో భారీ వర్షం. కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దైన ధాన్యం. తుఫాను కారణంగా ఖమ్మం జిల్లాలో అపార పంట నష్టం జరగడంతో అన్నదాతకు దిక్కు తోచని పరిస్థితి ఏర్పడింది. చేతికి వచ్చిన పంట నీటి పాలు కావడంతో అన్నదాత కంటతడి పెడుతున్నారు. కోత దశకు వచ్చిన వారిపై అంతా నేలకొరిగిపోయింది. నేలకొరిగిన వరి కంకి నుంచి మొలకలు బయటకు రావడంతో పెట్టిన పెట్టుబడులు రాకుండా పోతున్నాయని అన్నదాత ఆందోళన చెందుతున్నారు. ఆగస్టు మాసంలో కురిసిన భారీ వర్షాల వల్ల ఉమ్మడి వరంగల్, ఉమ్మడి అదిలాబాద్, ఖమ్మం జిల్లాలో భారీ అపార నష్టం కలిగించింది. దాని నుంచి ఇంకా కోల్పోక ముందే మళ్లీ భారీ వర్షాలు రైతులను వెంటాడుతూనే ఉన్నాయి. కోసిన ధాన్యం కొట్టుకపోతుంటే, మరి కొన్నిచోట్ల కోతకు వచ్చిన వరి నేలకొరిగిపోయింది. కోత కోయడానికి కూడా వీలు లేకుండా మారిపోవడంతో అన్నదాత కు దిక్కు తోచని పరిస్థితి నెలకొంది. ఖమ్మం జిల్లాలో వరి, పత్తి, మిర్చి పంటలకు భారీ స్థాయిలో నష్టం జరిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లా పైతీవ్ర ప్రభావం చూపినమొంథా తుఫాన్. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఐదు లక్షల ఎకరాల పైగా సాగుచేసిన పత్తి చేతికి రాకుండా భారీ వర్షాలకు నలుపు రంగుగా మారడంతో వ్యాపారస్తులు వాటిని కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నల్గొండ జిల్లాలో పత్తి, వరి పంటకు భారీ నష్టం వాటిల్లింది. వరి, పత్తి తడిసి మొలకలు వచ్చిందని రైతుల ఆవేదన. నల్గొండ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనూ తడిసి ముద్దైన ధాన్యం. పెట్టిన పెట్టుబడును కూడా పూర్తిగా నష్టపోయామని వరి , పత్తి రైతుల ఆవేదన చేస్తున్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఐదు లక్షల 64 ఎకరాల్లో పత్తి సాగుచేసిన రైతులు. ప్రస్తుతం ఆ పత్తి చేతికి రాకుండా అకాల వర్షాలు వెంటాడుతున్నాయి అంటూ రైతులు కంటతడి పెడుతున్నారు. పండిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్తే తేమ అధికంగా ఉంది అంటూ నిర్వాకులు సాకులు చెబుతూ కొనుగోలు చేయడం లేదంటూ అన్నదాత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు నల్గొండ జిల్లాలో అపార పంట నష్టం జరగగా తాజాగా కురిసిన వర్షాలకు పత్తి మరింతగా తడిసిందని రైతుల ఆవేదన చెందుతున్నారు. తేమ శాతం నిబంధన సడలించి పత్తి కొనుగోలు చేయాలని రైతుల మొర పెట్టుకుంటున్నారు . తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు



చేయాలని రైతుల విజ్ఞప్తి చేస్తున్నారు. పాడేరు నియోజకవర్గంలో వరి, మిర్చి, పత్తి పంటలకు అపార నష్టం తెచ్చిపెట్టినమొంథా తుఫాన్. గత పక్షం రోజులుగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు నమోదు కావడం వల్ల చేతికి వచ్చిన పంట నీటి పలు కావడంతో అన్నదాతకుగుండె పగిలే పరిస్థితి నెలకొంది. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంట గత ఆగస్టు మాసంలో కురిసిన భారీ వర్షాల కారణంగా సగం దెబ్బతీయగా, మిగిలిన సగం నైనా దక్కించుకుందామంటే అక్టోబర్లో కురుస్తున్న భారీ వర్షాలు నట్టేట ముంచుతున్నాయని అన్నదాత ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి అదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లా, సిరిసిల్ల, మహబూబ్నగర్, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట, జగిత్యాల్, భద్రాచలం, జిల్లాలోమొంథా తుఫాన్ తీవ్ర నష్టాన్ని మిగిలించింది. ఇప్పటికైనా వర్షాలు తగ్గుముఖం పడితే మిగిలిన కొంత ధాన్యం, పత్తి, మిర్చి చేతికి వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నదాతలు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా పనకి ఆగస్టు 24 నుంచి ప్రారంభమైన భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో ఏదో ఒక జిల్లాలో ప్రతిరోజు భారీగా కురుస్తూ పంటలకు తీవ్రంగా నష్టం కలిగించాయి, లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి, కొంతమందికి తినడానికి తిండి కరువైంది, మరోపక్క చెరువులు తెగిపోయి, ప్రధాన రహదారులు కోతకు గురై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుంది. ప్రభుత్వం తక్షం స్పందించి వరదల వల్ల దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మంత్రి లోకేశ్ చిత్రం డీపీగా పెట్టుకున్నారు

**రూ. లక్షల్లో కొల్లగొట్టారు- చివరకు ఏం జరిగిందంటే?**

**వైద్య చికిత్సల కోసం సాయం చేస్తానంటూ నమ్మించిన నేరగాళ్లు**

**బ్యాంకు రెమిటెన్స్ ఛార్జీలంటూ డబ్బు వసూలు**

**నిందితుల్ని అరెస్టు చేసిన సీఐడీ**

మంత్రి లోకేశ్ చిత్రాన్ని వాట్సప్ డీపీగా పెట్టుకుని తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ కన్వీనర్ పేరిట పలువుర్ని మోసగించిన ముఠాలోని ఇద్దరు నిందితుల్ని సీఐడీ అధికారులు బుధవారం హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన శ్రీసత్యసాయి జిల్లా రాచువారిపల్లెకు చెందిన కొండూరి రాజేష్‌ను జనవరి 5న అరెస్టు చేయగా, అతని మోసాలకు సహకరించిన గచ్చిబౌలిలో నివసించే గుంటూరుకు చెందిన గుత్తికొండ సాయి శ్రీనాథ్ (ఏ-2), పటాన్‌చెరు నివాసి చిత్తడి తల సుమంత్‌ను (ఏ-3) బుధవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాపై ఏపీ, తెలంగాణల్లో కలిపి 9 కేసులున్నాయి. వీటిలో రూ.54.34 లక్షలు కొల్లగొట్టారు.



**ఆర్థిక సాయమందిస్తామంటూ మోసం :** పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండూరి రాజేష్, గుత్తికొండ సాయి శ్రీనాథ్, చిత్తడి తల సుమంత్ కలిసి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో హెల్ప్ ఎట్ నారా లోకేశ్, హెల్ప్ ఎట్ పవన్‌కల్యాణ్, హెల్ప్ ఎట్ ఎన్‌సీబీఎన్ వంటి హ్యాష్‌ట్యాగ్‌లతో పోస్టులు పెట్టి వైద్యచికిత్సల కోసం ఆర్థికసాయం అవసరమైన వ్యక్తుల వివరాలు సేకరించేవారు. యూఎస్ మొబైల్ నంబర్‌లాగే కనిపించే నంబర్‌తో వాట్సప్‌లో వారిని సంప్రదించేవారు. వీరిలో కొండూరి రాజేశ్ తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ కన్వీనర్‌గా తనను తాను పరిచయం చేసుకునేవాడు. వైద్యచికిత్సల కోసం ఆర్థికసాయం చేస్తానని నమ్మించేవాడు. తన వాట్సప్ ఖాతాకు డీపీగా మంత్రి లోకేశ్ ఫొటో పెట్టుకునేవాడు. నకిలీ బ్యాంకు క్రెడిట్ రసీదులు పంపించి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు నమ్మబలికేవాడు.కొద్ది రోజుల తర్వాత వారికి బ్యాంకు మేనేజర్లలా ఫోన్ చేసి సాయంగా అందించే సొమ్ము జమకావాలంటే 4% రెమిటెన్స్ ఛార్జీలను పంపాలంటూ తన బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జమ చేయించుకునేవాడు. సాయి శ్రీనాథ్, సుమంత్ దీనికి సహకరించేవారు. వీరి మోసాలపై ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్‌కు సంబంధించిన 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు 16 ఫిర్యాదులు అందాయి.

**'అతడే ఆమె' - పేర్లు మార్చుకుని చాటింగ్**

**వృద్ధుడి నుంచి రూ. కోటి దోపిడీ**

**పరారీలోకి ఇతర నిందితులు :** ప్రధాన నిందితుడైన కొండూరి రాజేష్ నేరానికి పాల్పడిన తర్వాత తొలుత గోవాకు, అక్కడి నుంచి అండమాన్‌కు ఆపై ఉత్తర్‌ప్రదేశ్ మీదుగా నేపాల్‌కు పారిపోయాడు. కొన్నాళ్లు అక్కడి నుంచే సైబర్ నేరాలకు పాల్పడ్డాడు. తర్వాత పశ్చిమబెంగాల్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు అక్కడ 15 రోజులు రెక్కీ నిర్వహించి జనవరిలో అరెస్టు చేశారు. రాజేశ్ అరెస్టు కావటంతో సాయి శ్రీనాథ్, సుమంత్‌లు వారి ఫోన్లు, సిమ్‌కార్డులు మార్చేసి పరారైపోయారు. 10 నెలలుగా వారి కదలికలపై నిఘా పెట్టిన సీఐడీ అధికారులు బుధవారం వారిని అరెస్టు చేశారు. ఏపీలోని సీఐడీ పోలీసు స్టేషన్, గుంటూరులోని పట్టాభిపురం, తిరుపతిలోని అలిపిరితో పాటు ఆత్రేయపురం, ఉయ్యూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఓ పోలీసుస్టేషన్, తెలంగాణలోని రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీసుస్టేషన్లలో వీరిపై కేసులున్నాయి.

# శాంతియుత అణుశక్తికే మా మద్దతు

**ఐక్యరాజ్యసమితిలో పురందేశ్వరి**

**ఐరాసలో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నివేదికపై చర్చ**

**భారత్ తరపున ప్రసంగించిన రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి**

**వ్యవసాయం, ప్రజారోగ్యం రంగాల్లో అణుశక్తి పాత్ర కీలకం**



ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో భారత ప్రతినిధిగా బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రసంగించారు. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నివేదికపై జరిగిన చర్చలో ఆమె భారత్ తరపున జాతీయ ప్రకటన చేశారు. అణు విజ్ఞానం, సాంకేతికతను శాంతి యుత ప్రయోజనాల కోసం సురక్షితంగా, భద్రంగా వినియోగించడంలో పోషిస్తున్న కీలక పాత్రకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆమె స్పష్టం చేశారు.అణుశక్తి వల్ల బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయని పురందేశ్వరి అభిప్రాయపడ్డారు. కేవలం విద్యుత్ రంగంలోనే కాకుండా సుస్థిర అభివృద్ధి, ప్రజారోగ్యం, వ్యవసాయం, నీటి నిర్వహణ, వాతావరణ మార్పుల నియంత్రణ వంటి అనేక రంగాల్లో అణు సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఈ దిశగా భారతదేశం సాధించిన ప్రగతి అసాధారణమైనదని ఆమె పేర్కొన్నారు.దముఖ్యంగా, ప్రజారోగ్య రంగంలో సాధించిన విజయాన్ని పురందేశ్వరి ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం దేశీయంగా అభివృద్ధి చేసిన సెల్ థెరపీ' ద్వారా తక్కువ ఖర్చుతోనే క్యాన్సర్ చికిత్సను అందుబాటులోకి తీసుకురావడం గర్వకారణమని తెలిపారు. ఇది అణు పరిజ్ఞానం మానవాళికి ఎంతగా ఉపయోగపడుతుందో చెప్పడానికి ఒక నిదర్శనమని అన్నారు.సామర్థ్య పెంపుదల, సాంకేతిక సహకారం వంటి కార్యక్రమాల ద్వారా భాగస్వామ్య దేశాలతో అణు పరిజ్ఞానాన్ని పంచుకుంటూ %×ూజూా%కు భారత్ నిరంతరం తోడ్పాటునందిస్తోందని పురందేశ్వరి వెల్లడించారు. శాంతియుత అణుశక్తి వినియోగంలో ప్రపంచ దేశాలకు అండగా నిలుస్తామని ఆమె పునరుద్ఘాటించారు.

# భారీ వర్షాలకు నేలకొరిగిన పంటలు

**దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు**

**అన్నదాతలను ఆగం చేసిన మొంథా తుపాను**

**చేతికందొచ్చిన పంటను నీటి పాలు చేసిన రాకాసి**

**రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షానికి నేలవాలిన వరి**

**కల్లాలు, మార్కెట్ యార్డుల్లో తడిసి ముద్దైన ధాన్యం**

మొంథా తుపాను దిశ మార్చుకుని రాష్ట్రంలో కుంభవృష్టి కురిపించింది. ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాలను అతలాకుతలం చేసింది. తుపాను దాటికి ఉమ్మడి కరీంనగర్, వరంగల్, మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వరి, పత్తి సహా పలు పంటలకు నష్టం వాటిల్లగా, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు తడిసిపోయాయని రైతులు కన్నీరుమున్నీరయ్యారు.

**రైతులను ఆగం చేసిన తుపాను :** జగిత్యాలలో భారీ వర్షానికి కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిచిపోయింది. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ డివిజన్‌లో భారీ వర్షం కురిసింది. హుజూరాబాద్, సైదాపూర్, శంకరపట్నం మండలాల్లో వరి ధాన్యం నిల్వలు తడిసిపోయాయి. వర్షానికి ధాన్యం కొట్టుకుపోయింది. వర్షాలతో పంట పొలాలు నీట మునిగాయి. పత్తి పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందారు.

**వర్షపు నీరు చేరి తడిసి ముద్దైన పంట :** హనుమకొండ జిల్లాలో కురిసిన కుండపోత వానకు పరకాల రెవెన్యూ డివిజన్‌లో వరి, పత్తి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. ఈదురుగాలులకు వరి నేలవాలింది. వరి పొలాల్లోకి వర్షపు నీరు చేరగా, పత్తి పంట తడిసిముద్దైంది. వరంగల్ జిల్లాలోనూ భారీగా పంట నష్టం వాటిల్లింది. నర్సంపేటలో పత్తి, వరి, మొక్కజొన్న, మిర్చి, కూరగాయల పంటలు నీట మునిగాయి. నల్లబెల్లి, ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లో వందలాది ఎకరాల వరి పంట నేలవాలింది.ఉమ్మడి మెదక్ జిల్లాను మొంథా తుపాన్ అతలాకుతలం చేసింది. మెదక్ మార్కెట్ యార్డులో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. కొడిపల్లి మండలం మొహమ్మద్ నగర్ సొసైటీ వద్ద ధాన్యం వర్షానికి తడిసి మొలకెత్తాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లావ్యాప్తంగా వరి పంట నేలకొరిగింది. దుబ్బాక, గజ్వేల్, నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాల్లోనూ వరి నేలకొరిగింది. వరి కోతలు చేసి రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దైంది.

**చేతికి వచ్చే దశలో మునిగిన పంట :** సిద్దిపేట జిల్లాలో మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్, రాయపోల్, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల్లో ఐకేపీ, పీఏసీఎస్, దుబ్బాక పట్టణం ఏఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులో అమ్మకానికి ఉంచిన వరి ధాన్యం తడిసి ముద్దైంది. ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్నీ కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాపై మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావం చూపింది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం ఉమ్మడి నల్గొండ జిల్లాలో తీవ్ర నష్టాన్ని నింపింది. వేల ఎకరాల్లో పత్తి, వరి దెబ్బతింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దైంది. నల్గొండ, సూర్యాపేట జిల్లాలో చేతికొచ్చే దశలో ఉన్న వరి, పత్తి పంట నీట మునిగింది. వేల ఎకరాల్లో పత్తి, వరి పంట మునిగి రైతులు బోరున విలపించారు. పంట నష్టం అంచనా వేసి, పరిహారం చెల్లించాలని అన్నదాతలు కోరుతున్నారు.



**నీటి పాలైన వేలాది ఎకరాల పంట :** కోదాడ నియోజకవర్గం అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతే, చిలుకూరు మండలాల్లో వేలాది ఎకరాల పంట నీట మునిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యం రాశులను భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి పరిశీలించారు. రైతులు వర్షాలు తగ్గే వరకు కోతలు చేపట్టవద్దని, వరి కోసిన వారు మార్కెట్ యాడ్ షెడ్ కింద ఆరబోసుకోవాలని సూచించారు.


**మొంథా ప్రభావంతో వేలాది ఎకరాల్లో పంట నష్టం :** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా పంటలు భారీగా నష్టానికి గురయ్యాయి. వరి, పత్తి పంటలు నీట మునిగాయి. భారీగా నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారులు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ప్రధానంగా మినుము, వరి, పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. అశ్వారావుపేట మండలంలో 1,792 ఎకరాల్లో మినుము పంట సాగు చేయగా, తుపాను కారణంగా 700 ఎకరాల మినుము పంటకు నష్టం జరిగింది. ఈదురు గాలుల వల్ల 400 ఎకరాల్లో వరి పంట పడిపోయింది. 150 ఎకరాల్లో పత్తి పంట దెబ్బతింది.

# మూడు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందంటున్నారు - డీకే అరుణ

**ముస్లిం ఓట్ల కోసమే అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలనుకుంటున్నారన్న అరుణ**

**కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలను తిప్పికొట్టాలని వ్యాఖ్య**

**ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శ**



కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్‌లో ముస్లిం ఓటర్లను ఆకర్షించేం దుకే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి భయం పట్టుకోవడం వల్లే కాంగ్రెస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆమె విమర్శించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉండగా, వారిలో లక్షకు పైగా ముస్లిం మైనారిటీ ఓటర్లు ఉన్నారని డీకే అరుణ తెలిపారు. ఈ ఓట్లను తమ వైపు తిప్పుకోవాలనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ ఇప్పుడు అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలని చూస్తోందని ఆరోపించారు. మైనారిటీలు ఈ విషయాన్ని గ్రహించి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు.తెలంగాణలో కాంగ్రెస్ పాలన గాడితప్పిందని, ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీకే అరుణ దుయ్యబట్టారు. "ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు నాతో ప్రచారానికి రావాలి. వారి వైఫల్యాలను నేను నిరూపిస్తా" అని సవాల్ విసిరారు.రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టేలా కాంగ్రెస్ పాలన సాగుతోందని, ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరూ దోచుకోవడం, పంచుకోవడంలోనే మునిగిపోయారని ఘాటు విమర్శలు చేశారు. మంత్రుల మధ్య పంపకాల పంచాయితీలు నడుస్తున్నాయని, ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. "ఇంకో మూడు నెలల్లో ఈ ప్రభుత్వం కూలిపోతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారు. దేవుళ్లపై ఒట్లు వేసి హామీలిచ్చి, ఇప్పుడు చేతులెత్తేశారు" అని ఎద్దేవా చేశారు.ఇటీవల కొందరు జర్నలిస్టులు కొడంగల్ - వికారాబాద్ రైల్వే లైన్‌ను రాష్ట్ర ప్రభుత్వమే తెస్తున్నట్లు వార్తలు రాయడంపై ఆమె స్పందించారు. అది కృష్ణా - వికారాబాద్ రైల్వే లైన్ అని, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అని స్పష్టం చేశారు. కేవలం భూసేకరణ చేసినంత మాత్రాన రాష్ట్ర ప్రభుత్వమే ఆ లైన్ తెచ్చినట్లు అవుతుందా? అని ఆమె ప్రశ్నించారు.

# హైదరాబాద్ మరో దిల్లీగా మారనుందా?

**'వాయు కాలుష్యంతో పెరుగుతున్న మరణాలు'**

**హైదరాబాద్‌లో వాయు కాలుష్యంపై అధ్యయనం చేసిన సీఎస్ఈ**

**గాలి కాలుష్యంతో మరణాల సంఖ్య పెరుగుతోందని నివేదికలో వెల్లడి**

**తక్షణ చర్యలు తీసుకోకపోతే మరింత ప్రభావం ఉంటుందని హెచ్చరిక**

వాయు కాలుష్యంతో హైదరాబాద్‌లో మరణాల సంఖ్య పెరుగుతోందని దిల్లీలోని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ) అధ్యయనం వెల్లడించింది. ఈ మేరకు 'స్లో మర్డర్ కంటిన్యూస్' అనే పేరుతో సీఎస్ఈ నివేదిక విడుదల చేసింది. పీఎం 2.5 లాంటి సూక్ష్మధూళి కణాలు, భూస్థాయి ఓజోన్ మరింత ప్రమాదకరంగా మారినందు వల్ల కనీస జాగ్రత్తలు తీసుకోవాలని నివేదికలో సూచించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వాయు నాణ్యత పర్యవేక్షణ కేంద్రాల గణాంకాలు, గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్(జీబీడీ) అధ్యయనాల ఆధారంగా తాజా నివేదికను సీఎస్ ఈ రూపొందించింది. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ లక్ష్యాలకు అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకోనట్లయితే మరణాల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.

**మరణాలు ఇలా :** సీపీసీబీ మార్గదర్శకాల ప్రకారం పీఎం 2.5 ఘనపు మీటరు గాలిలో 60 మైక్రో గ్రాములు (24 గంటలు), 40 మైక్రో గ్రాములు (సంవత్సర సగటు) ఉండాలని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్?మెంట్ అధ్యయనం సూచించింది. వార్షిక సగటు లక్ష్యం అందుకోకపోవడంతోనే ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వెల్లడించింది. సూక్ష్మధూళి కణాల ప్రభావంతో 2005-2018 మధ్య పీఎం 2.5 వల్ల లక్ష మందిలో 96 మరణాలు సంభవించాయని తెలిపింది. 2005లో మొత్తం 9,900 మరణాల నుంచి 2018లో 23,700కి పెరిగిందని తెలిపింది. 2018 నుంచి ఇప్పటివరకు గణాంకాల్లో స్వల్ప మార్పులున్నప్పటికీ ముప్పు పొంచి ఉందని సీఎస్?ఈ అధ్యయనం వెల్లడించింది.

**ఆరోగ్యంపై ప్రభావం :** పీఎం 2.5 కణాలు మానవ ఊపిరితిత్తుల్లోకి చొచ్చుకుపోయి రక్తంలోకి ప్రవేశిస్తాయి. తద్వారా శ్వాసకోశ, హృదయ సంబంధిత వ్యాధులు (స్ట్రోక్ 25 శాతం, సీవోపీడీ), క్యాన్సర్, డయాబెటిస్ అనారోగ్య సమస్యలకు కారణమవుతాయి. ఘనపు మీటరు గాలిలో 10 మైక్రో గ్రాములు పెరిగినట్లయితే మరణాల సంఖ్య 8.6 శాతం అధికమౌతుంది.వాహనాలతో ఏర్పడే భూస్థాయి ఓజోన్ శ్వాసనాళాలను మరింత దెబ్బతీస్తుంది.మనిషి సగటు ఆయువు 4.5 ఏళ్లు తగ్గుతుంది.



**తీసుకోవాల్సిన జాగ్రత్తలివే :** పెట్రోల్, డీజిల్ వాహనాలకు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్, సీఎన్జీ (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) వాహనాలను వినియోగించాలి. వ్యక్తిగత వాహనాలకు బదులు ప్రజా రవాణా (బస్సు, ట్రైన్) వైపు మొగ్గు చూపాలి.వాయు నాణ్యత పర్యవేక్షణ పెంచడం, పీఎం 2.5 తగ్గించడంపై దృష్టి సారించాలి.నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిధుల్లో 70 శాతాన్ని వెహికిల్, పరిశ్రమల ఉద్గారాల నియంత్రణకు వెచ్చించాలి. వాయు నాణ్యత రిపోర్ట్?ను విడుదల చేస్తూ సమస్యాత్మక ప్రాంతాల్లో హెల్త్ అడ్వైజరీని విడుదల చేయాలి.ప్రమాద ఘంటికలు : అతివేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి. ఇక్కడ గత పదేళ్ల కాలంలో వాహనాల వినియోగం విచ్చలవిడిగా పెరిగింది. శిలాజ ఇంధనాలు అధికంగా వినియోగించడం వల్ల కర్బన ఉద్గారాలు, కాలుష్య కారకాలు వాతావరణంలోకి వెలువడుతున్నాయి. తద్వారా జంతు, జీవజాలానికి తీవ్ర నష్టం కలుగుతోంది. మరోవైపు ఆవరణ వ్యవస్థలో అటవీ శాతం తగ్గిపోతుంది. తాజాగా సెంటర్ ఫర్ సైన్స్? అండ్ ఎన్విరాన్?మెంట్ విడుదల చేసిన గణాంకాలు పరిశీలిస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోంది. ఈ ప్రాంతంలో పరిశ్రమలు కూడా అధికంగా ఉండటంతో అవి విడుదల చేసే కాలుష్య కారకాలు వాతావరణంలోకి చేరుతున్నాయి.

# 8వ తరగతి బాలికను కిడ్నాప్ చేసి వాహనంలో నలుగురి అఘాయిత్యం

**ఫరీదాబాద్‌లో 15 ఏళ్ల బాలికపై దారుణం**

**మార్కెట్‌కు వెళ్లిన విద్యార్థినిని కిడ్నాప్ చేసిన నలుగురు యువకులు**

**కారులో తీసుకెళ్లి మత్తుమందు ఇచ్చి అత్యాచారం**

**తెల్లవారుజామున ఇంటి దగ్గర వదిలేసి పరారీ**

హర్యానాలోని ఫరీదాబాద్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. 15 ఏళ్ల బాలికను నలుగురు యువకులు కారులో కిడ్నాప్ చేసి, సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల కథనం ప్రకారం.. 8వ తరగతి చదువుతున్న బాలిక ఈ నెల 26న సాయంత్రం 7 గంటల సమయంలో సెక్టార్ 18 మార్కెట్‌కు వెళ్లింది. రాత్రి అయినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఆమె కోసం గాలించారు. కానీ, ఆచూకీ లభించలేదు. మరుసటి రోజు, తెల్లవారుజామున 4 గంటల సమయంలో నిందితులు ఆమెను ఇంటి దగ్గర వదిలిపెట్టి వాహనంలో పరారయ్యారు.ఉదయం 4:30 గంటలకు ఇంటికి చేరుకున్న బాలిక, తనకు జరిగిన ఘోరాన్ని కుటుంబ సభ్యులకు వివరించింది. దీంతో బాధితురాలి అక్క పోలీసులకు ఫిర్యాదు చేసింది. "సాయంత్రం నలుగురు యువకులు నన్ను కారులో కిడ్నాప్ చేశారు. నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి, మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేశారు" అని తన చెల్లెలు చెప్పిందని ఆమె ఫిర్యాదులో పేర్కొంది.ఈ ఫిర్యాదు ఆధారంగా ఫరీదాబాద్ ఓల్డ్ పోలీస్ స్టేషన్‌లో గుర్తుతెలియని నలుగురు యువకులపై భారతీయ న్యాయ సంహిత, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఘటనపై స్టేషన్ హౌస్ ఆఫీసర్ విష్ణు మిత్తర్ మాట్లాడుతూ "బాధితురాలు ఇంకా వాంగ్మూలం ఇచ్చే స్థితిలో లేదు. మేము దర్యాప్తు చేస్తున్నాం. సెక్టార్ 18 మార్కెట్ పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నాం. నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తాం" అని తెలిపారు.

# హైదరాబాద్‌లో ప్రేమోన్మాది ఘాతుకం

**యువతి గోర్లు పీకి, చిత్రహింసలు**

**ప్రేమ పేరుతో యువతిపై సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దారుణం**

**హైదరాబాద్ సోమాజిగూడలో వెలుగులోకి వచ్చిన ఘటన**

**గదిలో బంధించి లైంగిక దాడికి యత్నం**

**ఎదురు తిరగడంతో కత్తెరతో వేలి గోళ్లు పీకేసిన నిందితుడు**

**పోలీసులకు చెబితే యాసిడ్ పోస్తానని బెదిరింపులు**

**నిందితుడు భానుప్రకాశ్‌ను అరెస్ట్ చేసిన పంజాగుట్ట పోలీసులు**

ప్రేమించిన యువతిపై ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రాక్షసంగా ప్రవర్తించాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి, లొంగకపోవడంతో ఆమెను గదిలో బంధించి అమానుషంగా దాడికి పాల్పడ్డాడు. కత్తెరతో ఆమె వేలి గోళ్లు పీకేసి, ప్రైవేట్ భాగాలపై దాడి చేసి చిత్రహింసలకు గురిచేశాడు. ఈ దారుణ ఘటన హైదరాబాద్‌లోని సోమాజిగూడలో చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేటకు చెందిన అంకి భానుప్రకాశ్ (23) హైదరాబాద్‌లోని బీఎన్‌రెడ్డి నగర్‌లో నివసిస్తూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. సోమాజిగూడకు చెందిన ఓ యువతి ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలోనే ఆపేసి, మణికొండలోని ఓ సంస్థలో పనిచేస్తోంది. ఈ క్రమంలో వారిద్దరికీ పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించడంతో వారి బంధం మరింత బలపడింది.అయితే, కొద్దికాలంగా భానుప్రకాశ్ ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. ఈ నెల 26న రాత్రి నేరుగా ఆమె ఫ్లాట్‌కు వెళ్లి గొడవకు దిగాడు. అనంతరం ఆమెను గదిలో బంధించి లైంగిక దాడికి ప్రయత్నించాడు. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించడంతో ఆగ్రహంతో ఊగిపోయిన భానుప్రకాశ్ కిరాతకంగా ప్రవర్తించాడు. కత్తెర తీసుకుని ఆమె చేతి వేలి గోళ్లను పీకేశాడు. అంతటితో ఆగకుండా ప్రైవేట్ భాగాలపై దాడి చేసి, గొంతు పిసికి చంపేందుకు యత్నించాడు. ఈ విషయం పోలీసులకు చెబితే యాసిడ్ పోసి చంపుతానని తీవ్రంగా హెచ్చరించాడు. అతడి చెర నుంచి బయటపడిన యువతి, ధైర్యం చేసి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు అంకి భానుప్రకాశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రేమ పేరుతో ఓ టెక్కీ ఇంతటి ఘాతుకానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది.




# మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**వైద్య కళాశాలలను పీపీపీకి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్**

**మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించిన హైకోర్టు**

**ఇది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని వ్యాఖ్య**




ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) కింద ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయంపై దాఖలైన పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేమని, టెండర్ ప్రక్రియను నిలిపివేయలేమని స్పష్టం చేసింది.రాష్ట్రంలోని వైద్య కళాశాలలను పీపీపీ విధానంలోకి మార్చడం ద్వారా థర్డ్ పార్టీకి హక్కులు కల్పించకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఇది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని అభిప్రాయపడింది. ప్రభుత్వ నిర్ణయం చట్టవిరుద్ధమని తేలితే తప్ప, తాము జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది.ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సమయం ఇస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ప్రభుత్వం తమ వాదనలు వినిపించిన తర్వాతే అన్ని అంశాలను పరిశీలిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేస్తున్నట్లు ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది.

# వర్షా కాలంలో నోరూరుంచే మొక్క రెసిపీస్.. ఇలా ట్రై చేయండి!







వర్షాకాలం మొదలైదంటే చాలు వాతావరణంలో మార్పులతో పాటు మన ఆలోచనల్లో కూడా మార్పులు వస్తాయి. వర్షాలు పడిన వెంటనే వేడి వేడిగా, కారంకారంగా ఏదైనా తినాలి అని మనసు లాగేస్తుంది. ముఖ్యంగా వేడిగా బజ్జీలు కనిస్తే మనసు అస్సలు ఆగదు. చటుక్కున నోట్లో వేసుకోవాలనిపిస్తుంది. కానీ అలాంటి ఆయిలీ ఫుడ్ తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు రావచ్చు. కాబట్టి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా, వర్షం కాలంలో నోటి రుచిగా ఉండే మొక్కజొన్నలు, వాటి నుండి రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందా పదండి. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు.

ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది.

ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు. ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు.

తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి. తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి.

## నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం.. చరిత్ర, ప్రాముఖ్యత,

# ఈ ఏడాది రక్తదాతల దినోత్సవం థీమ్ ఏమిటంటే..



రక్తదానం చేయండి.. ప్రాణదాత కండి ఈ నినాదం గురించి అందరికీ తెలిసిందే. రక్తదానాన్ని గొప్ప దానంగా భావిస్తారు. ఒక యూనిట్ రక్తంముగ్గురు జీవితాలను కాపాడుతుంది. ఇలా రక్తం దానం చేయడం వలన ప్రాణం కాపాడడమే కాదు.. ఆరోగ్యానికి కూడా లాభం. అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో రక్తం అందుబాటులో లేకపోతే.. అది రోగి జీవితానికి ప్రాణాంతకం కావచ్చు. ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రస్తుతం అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్ప దానంగా పరిగణించబడుతుంది. శరీరంలో తగినంత రక్తం లేకపోవడం ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు.. సరైన సమయంలో రక్తం బాధితునికి అందుబాటులో లేకపోతే.. అప్పుడు రోగి జీవితం ప్రమాదంలో పడవచ్చు. అయితే రక్తదానం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటారు. ఈ రోజు ప్రధాన లక్ష్యం.. ప్రజలలో రక్తదానం గురించి అవగాహన కల్పించడం. కనుక ఈ రోజు ప్రపంచ రక్తదాతల దినోత్సవానికి సంబంధించిన కొన్ని విషయాల గురించి తెలుసుకుందాం. ప్రపంచ రక్తదాతల దినోత్సవం చరిత్ర ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని తొలిసారిగా 2004లో జరుపుకున్నారు. 2005లో 58వ ప్రపంచ ఆరోగ్య సభ దీనిని వార్షిక ప్రపంచ కార్యక్రమంగా ప్రకటించింది. అప్పటి నుంచి రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటున్నారు. జూన్ 14 జీవశాస్త్రవేత్త, వైద్యుడు అయిన కార్ల్ ల్యాండ్‌స్టైనర్ పుట్టినరోజు కూడా. ఆయనను ఆధునిక రక్త మార్పిడి స్థాపకుడు అని పిలుస్తారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 థీమ్ ప్రతి సంవత్సరం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఒక ప్రత్యేక ఇతివృత్తంతో జరుపుకుంటారు. ఈ నేపధ్యంలో ఈ ఏడాది అంటే 2025 సంవత్సరానికి ఇతివృత్తం "రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి: కలిసి మనం అందరం ప్రాణాలను కాపాడుకుందాం". ఈ సంవత్సరం ఇతివృత్తం రక్తదానం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

**జగన్నాథునికి వేప పొడిని నైవేద్యంగా ఎందుకు సమర్పిస్తారో తెలుసా..**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం ప్రాముఖ్యత రక్తదానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. జూన్ 14 రక్తదాతలను గౌరవించడానికి అంకితం చేయబడింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం రక్తదానం గురించి అవగాహన పెంచి, రక్తదానం చేయమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. రక్తదానం చేయడం వల్ల పేద ధనిక అనే తేడాలేకుండా ప్రమాదంలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చు. ఇక రక్త దానం చేయడం వలన అనేక ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. రక్తదానం ద్వారా శరీరంలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయి. ఇది హృదయ ఆరోగ్యానికి మంచిది. రక్త దానం చేయడం కూడా ఒక సామాజిక బాధ్యత. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు లేదా రక్తహీనతతో బాధపడుతున్నవారికి మీరు ఇచ్చే రక్తం ఒక వరం.

## అరటి పండు నల్లగా మారితే పారేస్తున్నారా?

# ఆగండి ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు!

సాధారణంగా అరటిపండు అనగానే పచ్చిగా లేదా కొద్దిగా పండిన వాటిని తినడానికే చాలామంది ఇష్టపడతారు. కానీ, బాగా పండి, తొక్క నల్లగా మారిన అరటిపండ్లను పారేయడం చాలామంది చేస్తుంటారు. నిజానికి, నల్ల మచ్చలు ఏర్పడిన లేదా పూర్తిగా పండిన అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మీకు తెలుసా? పోషకాలు నిండిన ఈ పండ్లు సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పుడు ఒక లుక్కేద్దాం. పండిపోయిన అరటిపండ్లు తినడం సాధారణంగా మంచిదే, కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే, కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. పండిపోయిన అరటిపండ్లు పోషకాలు నిండినవే, చాలా సందర్భాలలో తినడానికి సురక్షితమైనవే. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, ముఖ్యంగా మధుమేహం ఉన్నట్లయితే, ఎంత మోతాదులో తీసుకోవాలో చూసుకోవడం మంచిది. ఇలా మెత్తబడిన అరటిపండ్ల ప్రయోజనాలు, తినడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలుసుకుందాం..

**సులభంగా జీర్ణం:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. దీనివల్ల జీర్ణం చేసుకోవడం చాలా సులభం. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది మంచిది.

**యాంటీఆక్సిడెంట్లు అధికం:** బాగా పండిన అరటిపండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

**గుండె ఆరోగ్యానికి మంచిది:** వీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

**మానసిక ప్రశాంతత:** పండిన అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఎక్కువగా ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, తద్వారా ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

**కండరాల నొప్పుల నుండి ఉపశమనం :** పొటాషియం అధికంగా ఉండటం వల్ల కండరాల నొప్పులు, తిమ్మిర్లను తగ్గించడంలో సహాయపడుతుంది.

**రొట్టెలు, స్మూతీలకు ఉత్తమం:** బాగా పండిన అరటిపండ్లు తీపిగా, మెత్తగా మారతాయి. ఇవి అరటిపండు బ్రెడ్, మఫిన్‌లు, స్మూతీలు వంటి వాటికి చాలా బాగుంటాయి. వాటి సహజ తీపి వల్ల అదనపు చక్కెర వేయాల్సిన అవసరం కూడా ఉండదు.



### ఎప్పుడు తినకూడదు/జాగ్రత్తలు:

**చక్కెర స్థాయిలు:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునే వారు బాగా పండిన అరటిపండ్లను పరిమితంగా తీసుకోవాలి లేదా వాటికి బదులుగా కొద్దిగా పచ్చిగా ఉన్న అరటిపండ్లను ఎంచుకోవడం మంచిది.

**బరువు తగ్గాలనుకునే వారికి:** బాగా పండిన అరటిపండ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు వీటిని ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

**వాసన/శిలీంధ్రం:** పండు పూర్తిగా నల్లగా మారి, పులిసిన వాసన వస్తే, జిగురుగా మారితే లేదా దానిపై శిలీంధ్రం (ఫంగస్/బూజు) కనిపిస్తే వాటిని తినకూడదు.

**లోపల నల్లగా ఉంటే :** తొక్క నల్లగా ఉన్నప్పటికీ, లోపలి గుజ్జు పూర్తిగా నల్లగా, మెత్తగా మారితే వాటిని పడేయడం మంచిది.

## పసుపు పొడిని ఇలా స్టోర్ చేయండి..


# మస్త్ రోజులు నిల్వ ఉంటది..!



వంటగదిలో మనం ప్రతిరోజూ ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసుల్లో పసుపు పొడి ఒకటి. పసుపు రుచి, రంగుతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అయితే పసుపు పొడిని ఎక్కువ రోజులు సురక్షితంగా నిల్వ చేయడం కొంచెం కష్టమైన పని. ఎందుకంటే సరిగ్గా నిల్వ చేయకపోతే దానిలో చిన్న పురుగులు, దోమలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పసుపు పొడిని తేమ లేని శుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ చేయడం చాలా ముఖ్యం. పసుపు కేవలం వంటకాలకే పరిమితం కాదు. ఇది అనేక ఆరోగ్య లక్షణాలను కలిగి ఉంది. భారతీయ సంప్రదాయంలో పసుపు పవిత్రతకు చిహ్నంగా భావించబడుతుంది. ఇందులో ఉండే కర్క్యూమిన్ అనే సహజ పదార్థం శరీరానికి శక్తిని ఇస్తుంది.. దెబ్బలు, వాపులను తగ్గిస్తుంది. పసుపులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరాన్ని టాక్సిన్ల నుండి కాపాడతాయి. ఈ ప్రయోజనాలను పూర్తిగా పొందాలంటే పసుపు పొడిని సరిగ్గా నిల్వ చేయడం తప్పనిసరి. పసుపు పొడిని సురక్షితంగా నిల్వ చేసే మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలు.. పసుపు పొడిని గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలలో ఉంచాలి. ముఖ్యంగా గాజు సీసాలు ఉత్తమమైనవి. తేమ లేని ప్రదేశం.. పసుపు పొడి ఉంచే ప్రదేశం పూర్తిగా తేమ లేకుండా.. చలికాలంలో తడి పడే చోటు కాకుండా ఉండాలి. పొడి స్పూన్ వాడకం.. పసుపు పొడిని తీసేందుకు తడి లేని స్పూన్ ఉపయోగించాలి. తడి స్పూన్ వాడితే తేమ చేరి పురుగులు వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న భాగాలుగా నిల్వ.. ఒకేసారి ఎక్కువ పసుపు పొడిని ఒకే డబ్బాలో ఉంచకుండా చిన్న చిన్న భాగాలుగా విడదీసి వాడటానికి వేర్వేరు డబ్బాలలో నిల్వ చేయడం మంచిది. కొత్తగా తీసిన పసుపు కొమ్ముల్లో మట్టితో కలిసిన చెదలు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని కొన్న వెంటనే శుభ్రంగా కడగాలి. ముందుగా ఒక బౌల్ నిండా నీటిలో వేసి బాగా కదిలిస్తూ చక్కగా కడగాలి మట్టి పూర్తిగా తొలగేలా చూడాలి. అనంతరం ఆ పసుపు తడి లేకుండా ఉండేలా స్పాంజ్ గానీ.. శుభ్రమైన కాటన్ గానీ ఉపయోగించి తుడవాలి. తడి పూర్తిగా పోయేంత వరకు వర్షంలో లేదా తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉంచకూడదు. పసుపు పూర్తిగా ఆరిన తర్వాత వాటిని కాగితం టవల్ తో చుట్టాలి. తర్వాత గాలి చొరబడని ఏర్ టైట్ డబ్బాలో వేసి ఫ్రిజ్ లోని కూరగాయల విభాగంలో నిల్వ చేయాలి. అవసరమైతే ఆ తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి జిప్ లాక్ కవర్ లో పెట్టి ఫ్రీజర్ లో కూడా భద్రపరచవచ్చు. ఇలా చేస్తే పసుపు ఎక్కువ రోజులు నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. పసుపు పొడి లాంటి మసాలా పదార్థాలను ఎప్పటికీ నేరుగా ఎండ తగిలే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఎక్కువ వెలుతురు లేదా వేడి ఉన్న ప్రదేశాల్లో ఉంచితే పసుపు తన అసలైన లక్షణాలను కోల్పోతుంది. రంగు మారిపోవచ్చు, దుర్వాసన రావచ్చు. అందుకే పసుపు పొడిని చల్లగా నీడ ఉన్న ప్రదేశంలో ఉంచడం ఉత్తమం. ఈ సూచనలు పాటిస్తే మీరు ఇంట్లో ఉన్న పసుపు పొడిని.. అలాగే తాజా పసుపును నాణ్యత కోల్పోకుండా ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంచుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి ఇలా నిల్వ చేయడమే ఉత్తమమైన మార్గం.

## డయాబెటిస్‌తో బాధపడుతున్నారా..

# ఈ 6 పానీయాలను అస్సలు తాగకండి..



ఈ మధ్య కాలంలో చాలా మంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్య ఉన్నవారు కొన్ని పానీయాలను తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో జీవనశైలి మారిపోవడం వల్ల చాలా మంది ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో ముఖ్యమైనది డయాబెటిస్. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు చాలా మంది ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. మధుమేహం ఒకసారి వస్తే, అది శరీరాన్ని నెమ్మదిగా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, ఇలాంటి వారు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అంతేకాకుండా, కొన్ని పానీయాలు నివారించాలి. ఎందుకంటే ఇవి ఆరోగ్యంగా కనిపించవచ్చు కానీ డయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, ఈ 6 పానీయాలను అస్సులు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తీపిగా ఉన్న టీ :** రోజూ తాగే టీలో ఎక్కువ చక్కెర కలిపితే అది మధుమేహ ప్రమాదాన్ని పెంచుతుంది. పైగా టీలో ఉండే కెఫిన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిని పెంచే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, హెర్బల్ టీను మాత్రమే తాగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆల్కహాల్ :** మధుమేహం ఉన్నవారు కొన్నిసార్లు మద్యం అప్పుడప్పుడు తాగితే ఏం అవుతుందులే అని అనుకుంటారు. కానీ మద్యంలో చక్కెరలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. తరచుగా తాగితే కాలేయం బలహీనమవుతుంది. ఇది రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీసి డయాబెటిస్ రిస్క్‌ను పెంచుతుంది. కాబట్టి, ఆల్కహాల్ పూర్తిగా మానేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.


**ఎనర్జీ డ్రింక్స్ :** ఎనర్జీ డ్రింక్స్ లో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, మధుమేహం ఉన్నవారు వీటిని తీసుకోవడం మంచిది కాదు. సహజ శక్తి కావాలంటే మంచి ఆహారం తీసుకోవడం ఉత్తమం.

**సోడాలి :** డయాబెటిస్ ఉన్న వారికి సోడా ప్రమాదకరం. ఎందుకంటే ఇందులో చక్కెర ఎక్కువగా ఉండేలా తయారు చేస్తారు. రోజూ సోడా తాగితే డయాబెటిస్ పెరిగే ప్రమాదం రెట్టింపు అవుతుంది. దానికంటే కొబ్బరినీరు, తాజా నిమ్మరసం తాగడం మంచిది.

**తీపిగా ఉన్న కాఫీ :** విప్డ్ క్రీమ్, స్వీట్ సిరప్ వేసిన కాఫీలు బయట స్టోర్లలో అందుబాటులో ఉంటున్నాయి. ఇవి రుచిగా ఉంటాయి కానీ ఎక్కువగా తాగితే మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యలు వస్తాయి. మంచి అలవాటు కోసం, తక్కువ చక్కెర కాఫీని తీసుకోండి.

**పండ్ల రసాలు :** తాజా పండ్ల రసాలు ఆరోగ్యంగా అనిపించవచ్చు కానీ.. వీటిలో ఫైబర్ తక్కువగా, చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. కాబట్టి పండ్ల రసం కంటే నేరుగా తినడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు ఏదైనా తాగే ముందు ఆలోచించాలి. ఆరోగ్యంగా అనిపించిన, తీపిగా ఉండే పదార్థాలను జాగ్రత్తగా తీసుకోవాలి. సరైన జీవనశైలి, సరైన ఆహారం మధుమేహాన్ని పూర్తిగా నియంత్రించవచ్చు.

## ఇలా చేస్తే ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు!



ఎనిమిది గంటలైనా కుర్చీలో కూర్చుని కంప్యూటర్‌పై పనిచేస్తూ ఉంటారు. ఇలా ఎక్కువ సేపు కూర్చోవటం వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. ఈ సమస్యలు రాకుండా ఆఫీసులో కూర్చుని చేసే 'యోగా' ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తోంది. అలాంటి యోగాసనాలేమిటో ఏమిటో చూద్దాం...


**విశ్రాంతి కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కూర్చుని పనిచేస్తే ఒక విధమైన అలసట వస్తుంది. ఇది తొలగిపోవటానికి కుర్చీలో కూర్చునే విశ్రాంతి తీసుకొనే ఆసనం ఒకటుంది. కుర్చీలో నడుమును నిటారుగా ఉంచి...అరిచేతులను తొడలపై ఉంచాలి. మూడు నిమిషాలు కళ్లు మూసుకొని దీర్ఘశ్వాసలు తీసుకోవాలి. ఇలా రోజుకు కనీసం రెండు సార్లు చేస్తే అలసట తొలగిపోతుంది.

**నడుము నొప్పి పోవాలంటే :** నడుము నెప్పి పోవాలంటే ముందు ఉన్న డెస్క్‌పై చేతులు ఉంచాలి. తల పైకెత్తి నడుమును ముందుకు వంచాలి. పది సెకన్ల తర్వాత నడమును లోపలికి వంచి తలను డెస్క్ వైపు వచ్చేలా వంచాలి. ఇలా పది సార్లు చేస్తే నడుము నెప్పికి కొంత ఉపశమనం లభిస్తుంది.

**అరచేయి.. మోచేతి నొప్పులు పోవాలంటే :** పిడికిలి బిగించి చేతిని ముందుకు చాపాలి. పిడికిలిని గుండ్రంగా ఎడమవైపునకు.. ఆ తర్వాత కుడివైపునకు తిప్పాలి. ఇలా పది సార్లు చేసిన తర్వాత రెండు చేతులను ముందుకు చాపి అరిచేతి భాగం ముందకు వచ్చేలా వేళ్లను లాక్ చేయాలి. ఇలా చేతులను ముందుకు.. వెనక్కు కదపాలి. ఇలా పది సార్లు చేయాలి. ఈ రెండు ఎక్సర్‌సైజ్‌ల వల్ల చేతుల నెప్పులు తగ్గుతాయి.ద

**తొడ కండరాల కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కదలకుండా కూర్చుంటే తొడ కండరాలు బిగుసుకుపోతాయి. ఈ ఇబ్బందిని తొలగించటానికి కుర్చీలో నిటారుగా కూర్చుని.. ఎడమ కాలి మడమను కుడి కాలి తొడపై పెట్టాలి. ఆ తర్వాత కళ్లు మూసుకొని 7 నుంచి 10 సార్లు దీర్ఘశ్వాసను తీసుకోవాలి. ఇలా చేస్తే తొడ కండరాలపై ఒత్తిడి తొలగిపోతుంది.

# నవంబర్ 1 నుంచి బ్యాంక్, క్రెడిట్ కార్డ్ రూల్స్‌లో కీలక మార్పులు



బ్యాకింగ్? సవరణ చట్టం కారణంగా ఆర్థికపరంగా ముఖ్యమైన మార్పులు- సిలిండర్ ధర, లైఫ్ సర్టిఫికెట్, యూపీఎస్ గడువులో మార్పులు? కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బ్యాకింగ్? సవరణ చట్టం కారణంగా ఆర్థికపరంగా నవంబర్? 1నుంచి కొన్ని ముఖ్యమైన మార్పులు రాబోతున్నాయి. ముఖ్యంగా బ్యాంక్? ఖాతా నామినీలకు సంబంధించి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. అయితే క్రెడిట్? కార్డ్? రూల్స్?, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన కొన్ని గడువు కూడా ఈ నెలలోనే ముగియనున్నాయి.నలుగురు నామినీలు కావాలిబ్యాంకు ఖాతాలు, లాకర్లు ఉన్న వారికి ఇప్పటివరకు ఒక్కరినే నామినీగా పేర్కొనే అవకాశం ఉండగా, ఇకపై నలుగురిని నామినీగా ఉంచే వీలుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనలు వచ్చే నెల నవంబరు 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. దీనివల్ల ఖాతాదారుడి మరణానంతరం డబ్బు విషయంలో వారసత్వ తగాదాలు, చట్టపరమైన సమస్యలూ తగ్గుతాయి.

**లావాదేవీలకు 1 శాతం ఫీజు!**

అలాగే ఎస్?బీఐ క్రెడిట్? కార్డు వాడేవారికి బిగ్? అలర్ట్?. ఎడ్యుకేషన్? ఫీజు చెల్లింపులు, వాలెట్? లోడింగ్?కు సంబంధించి నవంబర్? 1వ తేదీ నుంచి నూతన ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. క్రెడ్?, చెక్?, మొబిక్విక్? వంటి థర్డ్? పార్టీ యాప్స్? ఉపయోగించి చేసే ఎడ్యకేషన్? ఫీజు చెల్లింపులపై ఇకపై 1శాతం ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీ వెబ్?సైట్లు, పీఓఎస్? మెషీన్ల వద్ద చేసే చెల్లింపులకు ఈ ఫీజు వర్తించదు. వాలెట్?లో రూ.1000 మించి చేసే లావాదేవీలకు 1 శాతం ఫీజు వర్తిస్తుంది.

**యూపీఎస్ గడువు పొడగింపు**

నేషనల్ పెన్షన్ సిస్టమ్ నుంచి యూనిఫైడ్ పెన్షన్ సిస్టమ్‌కు మారేందుకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన గడువు నవంబర్ 30తో ముగియనుంది. వాస్తవానికి సెప్టెంబర్ 30 వరకు మాత్రమే తొలుత ఈ గడువు ఇచ్చారు. దాన్ని మరో రెండు నెలలు పొడిగిస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది.

**లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించాలి!**

పెన్షన్ పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు నవంబర్ 1 నుంచి 30లోపు లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. పెన్షన్ అందుకొనే వ్యక్తులు తాము జీవించి ఉన్నట్లు ఈ పత్రాన్ని సమర్పించాలి. ప్రతి ఏటా ఈ ప్రక్రియ కొనసాగుతుంది. 80 ఏళ్లు దాటిన వ్యక్తులకు అక్టోబర్ 1 నుంచే ఈ ప్రక్రియ ప్రారంభమైంది.

**సిలిండర్ ధరలో మార్పు**

నవంబర్ 1న ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లోనూ మార్పు రానుంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు వీటి ధరలను ఎప్పటికప్పుడు సవరిస్తూ ఉంటాయి. అయితే, గత కొన్ని నెలలుగా గృహ వినియోగ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పూ లేనప్పటికీ, వాణిజ్య సిలిండర్ ధరలో మాత్రం హెచ్చుతగ్గులు జరుగుతున్నాయి.

**ఆధార్?కార్డు అప్?డేట్?లో మార్పులు**

ఆధార్?కార్డు వినియోగ దారులకు కూడా బిగ్? అప్?డేట్?. ఇకపై ఆధార్?ను అప్?డేట్? చేయాలంటే క్యూలైన్లలో నిలబడాల్సిన అవసరం లేదు. ఆధార్? సెంటర్ల చుట్టూ తిరగాల్సిన పనీలేదు. పేరు, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్? నెంబర్? ఇలా దేనినైనా అప్?డేట్? చేయాలనుకుంటే ఆన్?లైన్?లో సులభంగా చేసుకోవచ్చు. యూజర్లకు సులభంగా సేవలను అందించాలనే ఉద్దేశంతో ఈ కొత్తనియమాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. కానీ వీటికి కొన్ని ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. వాటికి అనుగుణంగా ఒక్కోప్రక్రియకు ఒక్కోవిధంగా ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అదే విధంగా పాన్?- ఆధార్? లింక్? తప్పనిసరి చేసింది.

# త్వరలో టాటా టూవీలర్లు?




దేశీయ ఆటో రంగ దిగ్గజం టాటా మోటర్స్.. ద్విచక్ర వాహనాల తయారీలోకి రాబోతున్నదని, సంప్రదాయ బైకులతోపాటు విద్యుత్తు ఆధారిత (ఈవీ) టూవీలర్లను మార్కెట్‌కు పరిచయం చేయబోతున్నదన్న వార్తలు బుధవారం పలు సోషల్ మీడియా వేదికల్లో హల్‌చల్ చేశాయి. దేశీయ ఆటో రంగ దిగ్గజం టాటా మోటర్స్.. ద్విచక్ర వాహనాల తయారీలోకి రాబోతున్నదని, సంప్రదాయ బైకులతోపాటు విద్యుత్తు ఆధారిత (ఈవీ) టూవీలర్లను మార్కెట్‌కు పరిచయం చేయబోతున్నదన్న వార్తలు బుధవారం పలు సోషల్ మీడియా వేదికల్లో హల్‌చల్ చేశాయి. ఇప్పటికే భారీ, మధ్యశ్రేణి, తేలికపాటి వాణిజ్య వాహనాలు, ప్యాసింజర్ కార్ల తయారీలో దూసుకుపోతున్న టాటా మోటర్స్.. ఇక టూవీలర్ సెగ్మెంట్‌లోకి ప్రవేశించబోతున్నదని, ఈ క్రమంలోనే ముందుగా 110సీసీ, 125సీసీ బైకులను అందుబాటులోకి తేనుందని జోరుగా ప్రచారం జరుగుతున్నది.01110సీసీ బైక్ ధర రూ.45,999గా, 125సీసీ బైక్ ధర రూ.55,999గా ఉండొచ్చన్న అంచనాలూ వినిపిస్తుండటం గమనార్హం. ఇవి లీటర్ పెట్రోల్‌కు 90 కిలోమీటర్ల మైలేజీ ఇస్తాయనీ అంటున్నారు. అలాగే సింగిల్ చార్జింగ్‌పై 280 కిలోమీటర్లు ప్రయాణించేలా టాటా బ్రాండ్ ఎలక్ట్రిక్ టూవీలర్లూ వస్తాయని చెప్తుండటం విశేషం. అయితే వీటి ధర కేవలం రూ.85,000గానే ఉండొచ్చని ఆయా వెబ్‌సైట్లు పేర్కొంటున్నాయి. కాగా, హీరో మోటోకార్ప్, హెూండా మోటర్‌సైకిల్, బజాజ్, టీవీఎస్‌లకు పోటీగా వచ్చే ఏడాది ఇవి దేశీయ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇస్తాయని అంచనా.

# కాగ్నిజెంట్ ఆశాజనకం అమెరికాకు చెందిన ఐటీ సేవల సంస్థ కాగ్నిజెంట్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది.




సెప్టెంబర్ త్రైమాసికానికిగాను కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 7.3 శాతం ఎగబాకి 5.4 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్టు వెల్లడించింది. అమెరికాకు చెందిన ఐటీ సేవల సంస్థ కాగ్నిజెంట్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్ త్రైమాసికానికిగాను కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 7.3 శాతం ఎగబాకి 5.4 ఖబిలియన్ డాలర్లకు చేరుకున్నట్టు వెల్లడించింది. నాలుగో త్రైమాసికం(అక్టోబర్ నుంచి డిసెంబర్ నాటికి) ఆదాయం 5.27-5.35 బిలియన్ డాలర్ల మధ్యలో నమోదుకావచ్చునని కంపెనీ సీఈవో రవి కుమార్ ఎస్ తెలిపారు.2022 నుంచి ప్రతిసారి అంచనాలకుమించి రాణిస్తున్నట్టు, ఈ సారి కూడా అంచనాలకు తగ్గట్టుగానే ఆర్థిక ఫలితాలు నమోదయ్యాయన్నారు.

# నవంబర్‌లో బ్యాంకులకు 12 రోజులు సెలవులు- పూర్తి లిస్ట్ ఇదే!




నవంబర్?లో 12 రోజుల పాటు బ్యాంకులకు సెలవు - ఈ హాలీ డేస్‌లో బ్యాంకింగ్ కార్యకలాపాలు ఎలా చేయాలంటే?రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్?బీఐ) 2025 నవంబర్?? నెలకు సంబంధించిన బ్యాంక్? సెలవుల జాబితాను విడుదల చేసింది. దీని ప్రకారం, దేశంలోని వివిధ బ్యాంకులకు 12 రోజుల పాటు సెలవులు ఉన్నాయి. వీటిలో కొన్ని జాతీయ సెలవులు, మరికొన్ని ప్రాంతీయ సెలవులు ఉన్నాయి. అందువల్ల కస్టమర్లు ఈ సెలవులను దృష్టిలో ఉంచుకుని, తమ అవసరాలకు అనుగుణంగా బ్యాంకింగ్? కార్యకలాపాలను ప్లాన్? చేసుకోవడం మంచిది.2025 నవంబర్?లో ?12 రోజులపాటు బ్యాంకులకు సెలవులు ఉన్నప్పటికీ, ఇంటర్నెట్ బ్యాంకింగ్?, మొబైల్ బ్యాంకింగ్ సేవలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయి. అలాగే యూపీఐ, ఏటీఎం సేవలు కూడా ఎప్పటిలానే నడుస్తాయి. కనుక బ్యాంక్?లకు వెళ్లకుండానే సులువుగా మీ ఆర్థిక లావాదేవీలను చక్కబెట్టుకోవచ్చు.ఒక బ్యాంకు అకౌంట్?కు నలుగురు నామినీలుబ్యాంకు అకౌంట్ల నామినీ అంశంపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఖాతాదారుడికి నామినీగా ఒకరిని మాత్రమే ఎంచుకునే అవకాశం ఉండేది. అయితే నవంబర్? 1 నుంచి ఒక బ్యాంకు ఖాతాదారుడు నలుగురు నామినీలను ఎంచుకునే అవకాశం కలగనుంది. క్లెయిమ్ సెటిల్‌మెంట్ల కోసం బ్యాంకింగ్ వ్యవస్థలో పారదర్శకత తెచ్చేందుకుఈనిర్ణయంతీసుకు న్నారు.నామినీలకు సంబం ధించి బ్యాంకింగ్‌చట్టంలోతెచ్చిన సవరణ లునవంబరు1నుంచి అమ ల్లోకి రానున్నట్లుకేంద్రఆర్థికశాఖ ప్రకటించి ంది.సవరణలప్రకారం బ్యాంకుఖా తాదారుడునలుగురు నామి నీలను ఒకేసారి లేదా ఒకరి తర్వాత ఒకరినిపెట్టుకోవచ్చు.డిపాజిటర్లు కూ డా తమ ఇష్టాన్ని బట్టి ఇదే పద్ధతిలో నామినీలనుఎంచుకోవచ్చు. డిపాజి టర్లుతననలుగురు నామినీల్లో ఎవరికి ఎంత వాటా ఇచ్చి క్లెయిమ్ సెటిల్ చేయాలో ముందే పేర్కొనవచ్చు. సెఫ్టీ లాకర్లలోదాచుకునేవస్తువులు, పత్రా లకు సంబంధించి వరుస క్రమంలో ఉన్ననామినీలనుమాత్రమే అనుమ తిస్తారు. నామినీల్లో ముందు పేర్కొన్న నామినీ చనిపోతేనే తర్వాతి స్థానంలో ఉన్న నామినీకి ఆపరేట్ చేసే అవకాశం దక్కుతుంది. ఈ నిబంధనలు డిపాజిటర్లు తనకు నచ్చినట్లు నామినీలను ఎంచుకునే అవకాశం ఇస్తాయని కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. తద్వారా క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లో ఏకరూపత, పారదర్శకత, సమర్థత ఉంటాయని తెలిపింది.

# మళ్లీ పెరిగిన పుత్తడి రూ.2,600 ఎగసిన తులం విలువ



గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన పుత్తడి మళ్లీ ప్రియమైంది. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పావు శాతం తగ్గించే అవకాశాలుండటంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల వైపు మళ్లించడంతో వీటి ధరలు భారీగా పుంజుకున్నాయి. గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన పుత్తడి మళ్లీ ప్రియమైంది. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పావు శాతం తగ్గించే అవకాశాలుండటంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల వైపు మళ్లించడంతో వీటి ధరలు భారీగా పుంజుకున్నాయి. ఇదే క్రమంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.2,600 ఎగబాకి రూ.1,24,400 పలికింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర కూడా అంతే స్థాయిలో ఎగబాకి రూ.1,23,800కి చేరుకున్నట్టు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం బంగారం ధర రూ.1,580 అధిమై రూ.1,22,400కి చేరుకోగా, 22 క్యారెట్ ధర కూడా అంతే స్థాయిలో అధికమై రూ.1,12,200 పలికింది. బంగారంతోపాటు వెండి కూడా పరుగులు పెట్టింది.పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.6,700 ఎగబాకి రూ.1,51,700కి చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లోనూ కిలో వెండి రూ.1,000 ఎగబాకి రూ.1.66 లక్షలకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4 వేల డాలర్ల పైకి చేరుకోవడంతో దేశీయంగా ధరలు భారీగా పుంజుకున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. గత మూడు రోజులుగా తగ్గుతూ వచ్చిన గోల్డ్ ధరలు గ్లోబల్ మార్కెట్లో ఒక్కసారిగా భారీగా పుంజుకున్నాయి. ఔన్స్ గోల్డ్ ఏకంగా 77 డాలర్లు పెరిగి 4,029 డాలర్లకు చేరుకోడా, వెండి 48.40 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

# రూ.855 కోట్లతో 'రిలయన్స్ ఏఐ వెంచర్'- అందులో ఫేస్‌బుక్ వాటా 30 శాతం




రిలయన్స్?-ఫేస్?బుక్ జాయింట్ ఏఐ వెంచర్?- అందులో రిలయన్స్?ది 70 శాతం వాటా, ఫేస్?బుక్ ఓవర్సీస్?ది 30 శాతం వాటా- రెగ్యులేటరీ ఫైలింగ్?లో వెల్లడిఇండియన్ బిలియనీర్? ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్? ఇప్పుడు కృత్రిమ మేధ సేవల (ఏఐ సర్వీసులు)పై దృష్టి కేంద్రీకరించింది. అందులో భాగంగా త్వరలో రిలయన్స్? ఏఐ వెంచర్?ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. రిలయన్స్? ఎంటర్? ప్రైజెస్?, మెటాకు చెందిన అనుబంధసంస్థఫేస్?బుక్?ఓవర్సీస్?,ఐఎన్?సీకలిసి ఈ జాయింట్? వెంచర్?నుప్రారంభించనున్నాయి.ఈవిషయాన్నిరిల యన్స్ఇండస్ట్రీస్? తన రెగ్యులేటరీ ఫైలింగ్?లో పేర్కొంది.రూ.855కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న ఈ జాయింట్ ఏఐ వెంచర్?లో-రిలయన్స్ ఎంట ర్?ప్రైజెస్?? వాటా 70 శాతం, మెటాఅనుబంధసంస్థఅయినే ఫస్?బుక్?ఓవర్సీస్ఇంక్??30శాత ంవాటానుకలిగిఉంటాయని రిలయ న్స్ఇండస్ట్రీస్??తనరెగ్యు లేటరీఫై లింగ్?లోతెలిపింది.రిల యన్స్ఇం డస్ట్రీస్?కుచెందిన అనుబ ంధ సంస్థ రిలయన్స్?ఇంటెలిజెన్స్?లిమిటె డ్?. ఇది2025అక్టోబర్?24న రిలయ న్స్?ఎంటర్?ప్రైజ్? ఇంటెలి జెన్స్? లిమిటెడ్? (ఆర్?ఈఐఎల్?) అనే కొత్త కంపెనీని ప్రారంభించింది. ఈ ఆర్?ఈఐఎల్? అనేది ఎంటర్?ప్రైజ్? ఏఐ సేవలను అభివృద్ధి చేస్తుంది. మార్కెట్ చేస్తుంది. పంపిణీ చేస్తుంది. అయితే ఈ జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి గానీ, నియంత్రణ సంస్థల నుంచి గానీ ఎలాంటి అనుమతులు అవసరం లేదని రిలయన్స్ తన రెగ్యులేటరీ ఫైలింగ్?లో పేర్కొంది.లక్ష్యం ఇదే!రిలయన్స్-ఫేస్?బుక్ జాయింట్ ఏఐ వెంచర్? ప్రధాన లక్ష్యం- భారత్?లోని వ్యాపారాల కోసం, అలాగే అంతర్జాతీయ మార్కెట్లో కోసం ఎంటర్?ప్రైజ్ స్థాయి ఏఐ సొల్యూషన్స్? అభివృద్ధి చేయడం. మెటాకు చెందిన ఓపెన్?-సోర్స్? లామా మోడల్స్ ఆధారంగా ఈ ఏఐ వెంచర్ పనిచేస్తుంది. సింపుల్?గా చెప్పాలంటే, మెటాకు చెందిన అధునాతన ఏఐ మోడళ్లను, రిలయన్స్?కు చెందిన డిజిటల్ మౌలిక సదుపాయాలతో కలిపి, వ్యాపారాల కోసం శక్తివంతమైన ఏఐ టూల్స్?ను అభివృద్ధి చేస్తారు. ప్రధానంగా సేల్స్?, మార్కెటింగ్?, ఐటీ, కస్టమర్ సర్వీస్?, ఫైనాన్స్ వంటి వ్యాపార విభాగాల కోసం కస్టమైజ్డ్ ఏఐ మోడల్స్?ను తయారు చేస్తారు.అందుబాటు ధరలోనే!సాధారణంగా ఎంటర్?ప్రైజ్ స్థాయి ఏఐ సాధనాలు చాలా కాస్ట్?లీగా ఉంటాయి. కానీ రిలయన్స్?, ఫేస్?బుక్? - చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు సైతం ఉపయోగపడేలా అందుబాటు ధరలోనే తమ ఏఐ సెల్యూషన్స్?ను అందించాలని నిర్ణయించాయి.గూగుల్?తో రిలయన్స్ భాగస్వామ్యంముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఓ వైపు? మెటాతో కలిసి ఏఐ వెంచర్? ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోంది. మరోవైపు గూగుల్?తోనూ భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీని ద్వారా ఏఐ-రెడీ డేటా సెంటర్ల ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రతి రంగంలోనూ రిలయన్స్ హవా!భారత్?లో అంబానీల వ్యాపార ప్రపంచం చాలా ప్రత్యేకమైనది అని చెప్పుకోవచ్చు. ముకేశ్ అంబానీ హయాంలో అయితే ఈ కంపెనీ విభిన్న రంగాల్లోకి విస్తరించింది. ముకేశ్ అంబానీ 'జియో' పేరుతో డిజిటల్ సర్వీసులు, టెలికమ్యునికేషన్ సేవలు ప్రారంభించారు. అలాగే రిటైల్?, ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, మీడియా, ఎంటర్?టైన్మెంట్?, ఫైనాన్షియనల్ సేవలు, మాన్యుఫాక్చురింగ్ అండ్ ఇన్?ఫ్రాస్ట్రెక్చర్? వ్యాపారాల్లోనూ దూసుకుపోతున్నారు. ఇప్పుడు రిలయన్స్ ఇంటెలిజెన్స్?, యాడ్?వెర్బ్? టెక్నాలజీస్?, స్కై ట్రాన్?, ఇండియావిన్ స్పోర్ట్స్? లాంటి వాటిని కూడా నడిపిస్తున్నారు.

# హెూండా నుంచి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ



జపాన్‌కు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం హెూండా మోటర్ కంపెనీ లిమిటెడ్‌తనతొలిఎలక్ట్రిక్ ఎస్‌యూవీని ఆవిష్కరించింది. హెూండా ఓ ఏ(ఆల్ఫా) పేరుతో విడుదల చేసిన ఈ మాడల్‌ను 2027లో దేశీయ మార్కెట్లోకి విడుదల చేయనున్నట్టు ప్రకటించింది. జపాన్‌కు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం హెూండా మోటర్ కంపెనీ లిమిటెడ్ తన తొలి ఎలక్ట్రిక్‌ఎస్‌యూవీని ఆవిష్కరించింది. హెూండా ఓ ఏ(ఆల్ఫా) పేరుతో విడుదల చేసిన ఈ మాడల్‌ను 2027లో దేశీయ మార్కెట్లోకి విడుదల చేయనున్నట్టు ప్రకటించింది.టోక్యోలో జరుగుతున్న జపాన్ మొబిలిటీ షో 2025లో ఈ కారును ప్రదర్శించింది. దేశీయ మార్కెట్లోకి విడుదల చేయనున్న తొలి ఈవీ మాడల్ ఇదే కావడం విశేషం. మహీంద్రా బీఈ 6, ఎంజీ జెడ్ఎస్ ఈవీ, హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్, టాటా కర్వ్ ఈవీ మాడళ్లకు పోటీగా సంస్థ ఈ నూతన మాడల్‌ను ప్రవేశపెట్టబోతున్నది.

# డిసెంబర్ 10 దాకా ఐటీఆర్ ఫైలింగ్ కార్పొరేట్లతోపాటు ఆడిట్




వేదిక అవసరమున్న ఖాతాదారుల కోసం ఆదాయ పన్ను రిటర్ను (ఐటీఆర్)ల దాఖలు గడువును ఆదాయ పన్ను శాఖ బుధవారం పొడిగించింది. 2025-26 మదింపు సంవత్సరానికిగాను ఈ ఏడాది డిసెంబర్ 10దాకా ఐటీఆర్‌లను ఫైలింగ్ చేసుకోవచ్చని స్పష్టం చేసింది. కార్పొరేట్లతోపాటు ఆడిట్ నివేదిక అవసరమున్న ఖాతాదారుల కోసం ఆదాయ పన్ను రిటర్ను (ఐటీఆర్)ల దాఖలు గడువును ఆదాయ పన్ను శాఖ బుధవారం పొడిగించింది. 2025-26 మదింపు సంవత్సరానికిగాను ఈ ఏడాది డిసెంబర్ 10దాకా ఐటీఆర్‌లను ఫైలింగ్ చేసుకోవచ్చని స్పష్టం చేసింది. ఐటీ చట్టాల ప్రకారం అక్టోబర్ 31లోగా కార్పొరేట్లు, ఖాతా పుస్తకాల ఆడిటింగ్ అవసరమున్న ట్యాక్స్‌పేయర్స్ తమ ఐటీఆర్‌లను దాఖలు చేయాల్సి ఉన్నది. అయితే దీనికి మరో నెల 10 రోజుల అదనపు సమయం ఇస్తున్నామని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఓ ప్రకటనలో తెలియజేసింది. అలాగే నవంబర్ 10వరకు ఆడిట్ చేసిన నివేదికను పన్ను చెల్లింపుదారులు ఫైల్ చేయవచ్చన్నది. కాగా, గత నెల సెప్టెంబర్ 16తోనే వ్యక్తిగత ఐటీఆర్ దాఖలుకున్న గడువు ముగిసిన వి కోసం ఆదాయ పన్ను (ఐటీ) రేట్లను భారీగా తగ్గించాలంటూ బుధవారం పారిశ్రామిక సంఘం పీహెచ్‌డీసీసీఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు రెవిన్యూ కార్యదర్శి అర్వింద్ శ్రీవాత్సవకు తమ ముందస్తు బడ్జెట్ సిఫారసులను సమర్పించింది. ఏటా రూ.50 లక్షల ఆదాయం దాటితేనే గరిష్ఠంగా వ్యక్తిగత ఆదాయ పన్ను 30 శాతం వేయాలన్నది. ప్రస్తుతం కొత్త ఆదాయ పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ.24 లక్షలు దాటితే 30 శాతం ఆదాయ పన్ను పడుతున్న సంగతి విదితమే. కాగా, రాబోయే ఆర్థిక సంవత్సరానికి సూచనలను కేంద్ర ప్రభుత్వం కోరుతున్నది. దీంతో వ్యక్తిగత ఆదాయ పన్ను శ్లాబులకు సంబంధించి వార్షిక ఆదాయం రూ.30 లక్షలదాకా 20 శాతం, రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షలదాకా 25 శాతం, రూ.50 లక్షలపై 30 శాతం పన్నులు పడేలా శ్లాబులను సవరించాలని పీహెచ్‌డీసీసీఐ కోరుతున్నది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 31 - 10 - 2025

## తాజ్‌మహల్ వివాదం.. పరేష్ రావల్ సినిమాపై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్!

బాలీవుడ్ నటుడు పరేష్ రావల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వివాదాస్పద చిత్రం 'ది తాజ్ స్టోరీ' ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా విడుదలని అడ్డుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ చిత్రం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని పిటిషనర్ ఆరోపించారు.అడ్వకేట్ షకీల్ అబ్బాస్ ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా.. ఇందులో ఆయన సెన్సార్ బోర్డు కేంద్ర ప్రభుత్వం, చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు పరేష్ రావల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ చిత్రం తాజ్ మహల్ చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపాడు. అలాగే ఒక ప్రత్యేక రాజకీయ సిద్ధాంతాన్ని ఈ చిత్రం ప్రోత్సహిస్తోందని పిటిషనర్ ఆరోపించారు. ఈ సినిమా విడుదలైతే మత విద్వేషాలకు దారితీసే అవకాశం ఉందని ఇది దేశ లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అబ్బాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు స్పందిస్తూ.. ఈ పిటిషన్‌ను తక్షణమే విచారించడానికి నిరాకరించింది. ఈ అంశాన్ని సాధారణ విచారణలో భాగంగా పరిశీలిస్తామని కోర్టు స్పష్టం చేసింది.





## చిరంజీవి సినిమాలో నేను లేను.. 'మెగా 158' రూమర్స్‌పై మాళవిక మోహనన్ క్లారిటీ

మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పనిచేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకోచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే ఈ చిత్రంలో నటించబోయే కథానాయిక గురించి చిత్ర బృందం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' సినిమా ట్రైలర్ రిలీజ్



ఒకప్పుడు పెళ్లంటే పెళ్లి మాత్రమే. ఇప్పుడు పెళ్లి అంటే అంతకంటే ముందు చాలా ఉంటాయి. అందులో ప్రీ వెడ్డింగ్ షూట్ ఒకటి. ఇప్పుడు ఈ కాన్సెప్ట్‌పై తెలుగులో ఓ కామెడీ సినిమా తీశారు. అదే 'ద గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో'. మసూద మూవీ ఫేమ్ తిరువీర్ హీరోగా నటిస్తున్నాడు. టీనా శ్రావ్య హీరోయిన్. రాహుల్ శ్రీనివాస్ దర్శకుడు. నవంబర్ 7న మూవీ థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్ లాంచ్ చేశారు. ఇది బాగానే నవ్విస్తోంది. ట్రైలర్ బట్టి చూస్తే.. పల్లెటూరిలో ఉండే హీరో ఓ ఫొటోగ్రాఫర్. ఓసారి ఓ జంటకు ప్రీ వెడ్డింగ్ షూట్ చేస్తాడు. అనుకుని పరిస్థితుల్లో షూట్ చేసిన ఫుటేజీ ఉన్న మెమొరీ కార్డ్ పోతుంది. తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? ఈ గండం నుంచి హీరో ఎలా బయటపడ్డాడనేదే స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్ అయితే నవ్విస్తోంది. కామెడీ కూడా సహజంగా కుదిరింది. మరి మూవీ ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో చూడాలి? నవంబర్ 7న రష్మిక 'ద గర్ల్ ఫ్రెండ్', సుధీర్ బాబు 'జటాధర' చిత్రాలు రిలీజ్ అవుతున్నాయి. వీటితోపాటు ఈ సినిమా కూడా రానుంది. మరి మూడింటిలో ఏది ప్రేక్షకుల్ని అలరిస్తుందో చూడాలి. ఇదే తేదీన తమిళ డబ్బింగ్ బొమ్మ 'ఆర్యన్' కూడా తెలుగులో విడుదల కానుంది.



## స్పిరిట్‌లో ప్రభాస్.. యానిమల్ సీన్ రిపీట్ కానుందా?

రెబల్ స్టార్ ప్రభాస్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'. ఈ ప్రాజెక్ట్ అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ గురించి టాలీవుడ్‌లో పలు రకాల రూమర్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఈ మూవీలో ప్రభాస్ తండ్రిగా మెగా హీరో నటించబోతున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. స్పిరిట్ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్నారని తెగ టాక్ వినిపించింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఇటీవలే అక్టోబర్ 23న ప్రభాస్ బర్త్‌డేను పురస్కరించుకుని ఆడియో గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిలిం స్పిరిట్' అంటూ 1.31 నిమిషాల ఆడియో గ్లింప్స్ వదిలారు. తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ గ్లింప్స్ రిలీజ్ చేశారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన మరో క్రేజీ న్యూస్ వైరలవుతోంది. ఈ చిత్రం కోసం సందీప్ రెడ్డి వంగా బిగ్ ప్లాన్ రెడీ చేసినట్లు తెలుస్తోంది. యానిమల్‌తో బోల్డ్ డైరెక్టర్‌గా ముద్ర వేసుకున్న సందీప్ రెడ్డి.. ప్రభాస్ స్పిరిట్‌లోనూ అదే పంథాను ఫాలో అవుతున్నట్లు అర్థమవుతోంది. అందుకే స్పిరిట్‌లోనూ బోల్డ్ సన్నివేశాలు ఉండనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ మూవీలో ప్రభాస్ ఓ సీన్‌లో నగ్నంగా కనిపించనున్నారని వార్తలొస్తున్నాయి.

గ్లింప్స్ డైలాగ్ వల్లే రూమర్స్..

ఇటీవల విడుదలైన గ్లింప్స్‌లో ప్రకాశ్ రాజ్ చెప్పిన డైలాగ్.. ఈ వార్తకు బలం చేకూరుతోంది. ఖైదీని బట్టలూడదీసి టెస్టులకు పంపండి అనే చెప్పిన డైలాగ్‌తోనే టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ సినిమాలో నగ్నంగా కనిపించే ఛాన్స్ ఉందని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఎందుకంటే సందీప్ రెడ్డి వంగా యానిమల్‌లో రణ్‌బీర్ కపూర్ ఓ సీన్‌లో న్యూడ్‌గా కనిపించారు. అదే పంథాను స్పిరిట్ విషయంలో ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే స్టార్ హీరోలతో బోల్డ్ సీన్స్ చేయించడం ఒక్క సందీప్ రెడ్డికే సాధ్యమని చెప్పొచ్చు. కాగా.. ఈ చిత్రంలో యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీతో బాలీవుడ్ భామ టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుంది.



## హీరోయిన్‌గా మహేష్ బాబు మేనకోడలు.. సంతోషం వ్యక్తం చేసిన మంజుల

ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసురాలు రాబోతోంది. ఆమె మరెవరో కాదు కృష్ణ మనవరాలు, మంజుల కుమార్తె జాన్వీ స్వరూప్. త్వరలోనే సినీ రంగంలో అడుగుపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. నటన, డాన్స్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన జాన్వీ ఇప్పటికే కొన్ని కథలను విన్నట్టు సమాచారం. వాటిలో ఒక ప్రాజెక్ట్ కోసం అధికారిక ఒప్పందం కూడా పూర్తయిందని తెలుస్తుంది. త్వరలోనే ఆమె డెబ్యూ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. ఇక జాన్వీ తల్లి మంజుల ఘట్టమనేనికి హీరోయిన్ కావాలనే కోరిక ఉండేది. ఒకప్పుడు ఆమెను కథానాయికగా ప్రకటించినప్పటికీ, కృష్ణ అభిమానులు "ఆమెని మేము హీరోయిన్‌గా చూడలేం" అంటూ వ్యతిరేకించడంతో ఆ ఆలోచన విరమించుకున్నారు. తరువాత మంజుల నిర్మాతగా, కొన్నిసార్లు నటిగా, అలాగే దర్శకురాలిగా కూడా ఇండస్ట్రీలో తన ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం ఆమె సినిమాల నుంచి కొంత దూరంగా ఉన్నారు. ఇప్పుడు అదే ఇంటి నుంచి మరో తరం తెరపైకి రావడానికి సిద్ధమవుతుండటంతో సినీ వర్గాల్లో ఆసక్తి పెరిగింది. మరోవైపు కృష్ణ చిన్న కుమారుడు రమేష్ బాబు తనయుడు కూడా అజయ్ భూపతి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నాడు. దీంతో ఘట్టమనేని కుటుంబం నుంచి కొత్త తరం ఇండస్ట్రీకి వస్తుండడంపై ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అభిమానులు ఇప్పుడు మహేష్ బాబు పిల్లలు గౌతమ్, సితార ఎప్పుడు సినిమాల్లోకి వస్తారోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి. అయితే మంజుల తన కుమార్తె హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తుండటంతో ఆనందంతో ఉప్పొంగిపోతున్నారు. ఒకప్పుడు"నీవు హీరోయిన్‌గా ఎందుకు?"అని ప్రశ్నించినవారే ఇప్పుడు"నీ కుమార్తె సినిమాల్లో రావాలి"అని ప్రోత్సహిస్తున్నారని ఆమె చెబుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తన కుమార్తె చిరునవ్వే తన ప్రార్థనలకు సమాధానం అని మంజుల ఘట్టమనేని సంతోషంగా తెలియజేసింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332